





జాతీయ తెలుగు దినపత్రిక

# తెహల్కా

ప్రతి వార్త సంచలనం








హైదరాబాద్ , విజయవాడ | సంపుటి : 01 సంచిక : 82 | సోమవారం , ఏప్రిల్ 27 , 2026 , | పేజీలు -8 | వెల : 2 /-


# మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం భారీ కానుక..
## ప్రతీ నియోజకవర్గం నుంచి ..

**హైదరాబాద్ :**రాష్ట్రంలోని మహిళలకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. మహిళాసాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే మహిళలకు అనేక పథకాలను అందిఒచింది రేవంత్ సర్కార్. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తోంది. ఈ క్రమంలో తాజాగా మరో కీలక ముందడుగు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సామాజిక వర్గంలోని మహిళలకు అద్దిరిపోయే వార్త తెలిపింది. రాష్ట్రంలో బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ప్రతీ నియోజకవర్గం నుంచి 1000 మందికి ఈ కుట్టుమిషన్లు ప్రభుత్వం అందజేయనుంది.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలకు గుడ్ న్యూస్ తెలిపింది. రాష్ట్రంలోని మహిళల కోసం ఆరు గ్యారంటీల్లో అనేక పథకాలను ప్రకటించడంతో పాటుగా రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు



తీసుకుంటోంది. తాజాగా మహిళలను మరో భారీ కానుక ప్రకటించింది రేవంత్ సర్కార్. రాష్ట్రంలోని బీసీ మహిళలకు ప్రయోజనం చేకూరే విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గానికి 1000 మంది చొప్పున రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మహిళలకు 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇదే విషయంపై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గం నుంచి 1000 మంది అర్హులైన మహిళలకు ఈ కుట్టుమిషన్లు ప్రభుత్వం అందజేయనుందని ప్రకటించారు. ఈ మేరకు త్వరలోనే దరఖాస్తులను స్వీకరించి, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అత్యంత పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. మహిళలకు 100శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టుమిషన్లు ఇస్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం వెల్లడిస్తుందని తెలిపారు.ఇక రాష్ట్రంలోని మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించిందని ఇటీవల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. త్వరలోనే మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ను ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా సంఘ సభ్యుల్లో ఎవరూ నిరక్షరాస్యులుగా మిగలకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

## టీఎంసీ అహంకారం
# మొదటి విడతలోనే ముక్కలైంది

: నరేంద్ర మోదీ



**బంగావ్:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి పూర్తి అనుకూల పవనాలు వీస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తొలి విడత పోలింగ్‌లో భారీ ఓటింగ్‌తో టీఎంసీకి గట్టి దెబ్బ తగిలిందని, తుది విడత ముగిసేసరికి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పశ్చిమబెంగాల్‌లోని బంగావ్‌లో ఆదివారంనాడు జరిగిన భారీ ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'తొలి విడత పోలింగ్‌లో టీఎంసీ అహంకారం ముక్కలైంది. రెండో దశలో బీజేపీకి కీలక విజయం దక్కనుంది' అని చెప్పారు.టీఎంసీ హయాంలో చిన్నస్థాయి నేతలు, గూండాలు సైతం అధికారం తమదే అన్నట్టు వ్యవహరించడంతో పాలన గాడితప్పిందని, జవాబుదారీతనం లోపించిందని మోదీ విమర్శించారు. 'మా, మాటీ, మానుష్' నినాదంతో టీఎంసీ ఎంతోకాలం నమ్మించలేదని, ఈ మూడు విషయాల్లోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. తల్లులు అనేక బాధలకు గురయితే, భూములు దుర్వినియోగమయ్యాయని, ప్రజలు గత్యంతరం లేక వలసబాటలు పట్టారని విమర్శించారు.రైతుల సంక్షేమానికి బీజేపీ అధిక ప్రాధాన్యం ఇస్తోందని, రైతులు, కూలీల ఆందోళనలను తాము అర్థం చేసుకున్నామని చెప్పారు.

## రేపు ప్రతి ఊళ్లో పార్టీ జెండా ఎగురవేయండి..
# బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్క రించుకుని ప్రతి గ్రామం, పట్టణం, నియో జకవర్గం, జిల్లా కేంద్రాల్లో పార్టీ జెండాలను ఎగురవేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులతో కేటీఆర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ.. రేపు (ఏప్రిల్ 27న) తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం జరుగు తుందని తెలిపారు.ఇటీవల జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించిన నేపథ్యంలో, ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ ఆదేశాల మేరకు ఈసారి ప్లీనరీని కేవలం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికే పరిమితం చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లకు మాత్రమే ఆహ్వానం ఉందని పార్టీ స్పష్టం చేసింది.తెలంగాణ భవన్‌లో పరిమిత సంఖ్యలోనే ప్రవేశం ఉంటుందని, ఆహ్వానం ఉన్న వారు మాత్రమే హాజరుకావాలని, మిగిలిన నాయకులు, కార్యకర్తలు తమ తమ నియోజకవర్గాల్లోనే ఉండి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ కోరారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామం, మండలం, పట్టణం, పిలుపునిచ్చారు.

# జనగణన వల్ల ప్రభుత్వ పథకాలు నిలిచిపోవు:

మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 26:** జనగణన స్వీయ నమోదు (సెల్ఫ్ ఎన్యుమరేషన్) చేసుకోవాలని తెలంగాణ ప్రజలకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో జనగణనలో భాగంగా దిల్ కుశ గెస్ట్ హౌస్‌లో అధికారుల సమక్షంలో మంత్రి కిషన్ రెడ్డి స్వీయ నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి అధికారిక జనాభా గణన ఇది. రాష్ట్రాభివృద్ధి కోసం రూపొందించే ప్రణాళికలకు ఇది పునాది కానుంది. ప్రధానమంత్రి మోదీ అన్నట్లు "మదర్ ఆఫ్ డెమోక్రసీ"లో భాగస్వామ్యం కావడం అంటే, దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రక్రియలో ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించడమే. ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు మే 10వ తేదీ వరకు అవకాశం కల్పించడం గొప్ప పరిణామం.
ఇది పారదర్శకతను పెంచడమే కాకుండా, సమయాన్ని ఆదా



చేస్తుంది. ?చాలామంది తమ వివరాలు ఇస్తే ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయేమో అని ఆందోళన చెందుతుంటారు. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ?మీరు ఇచ్చే వివరాల వల్ల వ్యక్తిగతంగా ఎలాంటి ఇబ్బందులు కలగవు. ?జనాభా లెక్కల్లో వివరాలు ఇవ్వడం వల్ల సంక్షేమ పథకాల దూరం కావు. ఇది కేవలం గణాంకాల కోసం మాత్రమే. ?జనాభా లెక్కలు కేవలం తలల లెక్క కాదు.. అవి దేశ భవిష్యత్తుకు దిక్సూచీ. ?పథకాల రూపకల్పనకు ఏ ప్రాంతంలో ప్రజల అవసరాలు ఎలా ఉన్నాయి? సామాజిక, ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయి? అనే అంశాల ఆధారంగానే కొత్త పథకాలు రూపొందిస్తారు.వాటికీ ఈ గణన ఉపయోగపడుతుంది. ?జనాభా నిష్పత్తిని బట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కేటాయింపు చేపడతాయి. అంతర్జాతీయ వేదికలపై భారతదేశం తన సత్తా, అవసరాలను చాటుకోవడానికి ఈ ఖచ్చితమైన గణాంకాలు అవసరం. ?దీనిని ఒక 'పండుగలా' భావించి ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలి. ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా, తమ ప్రాంత అభివృద్ధికి తామే పరోక్షంగా సహకరించినట్లు అవుతుంది. అధికారులు అడిగే వివరాలను నిర్భయంగా జవాబు చెప్పండి. తద్వారా రాబోయే పదేళ్ల అభివృద్ధిలో మీరు కూడా భాగస్వాములు కావాలని ప్రజలకు' కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## సైబర్ భద్రత విషయంలో అత్యంత
# అప్రమత్తంగా ఉండాలి..



**ముంబై:** సెబీతో పాటు దేశీయ ఆర్థిక సేవల రంగ నియంత్రణ సంస్థలన్నీ సైబర్ భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కోరారు. అమెరికాకు చెందిన కృత్రిమ మేధ (ఏఐ) కంపెనీ ఆంత్రోపిక్ అభివృద్ధి చేసిన అత్యాధునిక ఏఐ మోడల్ 'క్లాడ్ మిథోస్'పై ప్రపంచ ఆర్థిక రంగం లో ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మిథోస్ పేరును ప్రస్తావించకుండానే, కొన్ని ఏఐ సాధనాలు సైబర్ దాడులను వేగవంతం చేశాయని, అనుకూలంగా మార్చాయని మంత్రి అన్నారు. గుర్తించడానికి సాధ్యం కాని వ్యూహాలతో దాడి చేసే సామర్థ్యాలను అవి కలిగి ఉన్నాయన్నారు. దాడులకు ఉపయోగించే సాంకేతిక సాధనాలు వేగంగా పుట్టుకొస్తున్న నేపథ్యంలో వాటిని అడ్డుకోగలిగే టూల్స్‌ను మరింత వేగంగా సృష్టించాల్సిన అవసరం ఉందని ముంబైలో శనివారం జరిగిన సెబీ 38వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో మంత్రి అనాన్నరు.ఏంటీ క్లాడ్ మిథోస్: ఇది అత్యాధునిక హ్యాకింగ్ సామ ర్థ్యాలు కలిగిన ఏఐ మోడల్. దీన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురాబోమని.. మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్, యాపిల్, ఎన్‌విడియా, జేపీ మోర్గాన్ వంటి ఎంపిక చేసిన 40 దిగ్గజ సంస్థలు తమ సైబర్ భద్రత స్థాయిని పరీక్షించుకునేందుకు మాత్రమే యాక్సెస్ కల్పిస్తామని ఆంత్రోపిక్ ఇప్పటికే ప్రకటించింది. అయితే, కొందరు అనధికార వ్యక్తులు మిథోస్ యాక్సెస్ పొందినట్లు వార్తలు వచ్చిన భయపడుతున్నాయి.

# కేసీఆర్ లేకపోతే బీఆర్ఎస్ లేదు..
## బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదు

: హరీశ్‌రావు



**హైదరాబాద్ :**రాష్ట్ర ప్రజలకు హరీశ్‌రావు బీఆర్ఎస్ రజ తోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 వసంతాలు పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావంతోనే తెల ంగాణ కల సాకారమైందని అన్నారు. కేసీఆర్ లేకపోతే బీఆర్ఎస్ లేదు.. బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని అభిప్రా యపడ్డారు. నాలుగు కోట్ల మంది ప్రజలకు ఏకతాటి మీదకు తెచ్చిన మహానాయకుడు కేసీఆర్ అని హరీశ్‌రావు కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుతో దశాబ్దాల తెలంగాణ కల సాకారమైందని అన్నారు. ఇవాళ రాష్ట్ర ప్రజలు ఆత్మగౌరవంతో సంతోషంగా బతుకుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజల్లో గొప్ప ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందని పేర్కొన్నారు. రాష్ట్రం 33 జిల్లాలుగా ఏర్పడిందన్నా.. సిద్దిపేట జిల్లాగా మారిందన్నా కేసీఆర్ కృషే కారణమని స్పష్టం చేశారు.

# వెంటాడుతున్న మృత్యువు!
## ట్రంప్‌పై జరిగిన 5 భయంకర దాడులు!




**అమెరికా :** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి తూటాల గర్జన వినిపించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యంగా జరిగినట్లు భావిస్తున్న కాల్పుల ఘటన అంతర్జాతీయంగా సంచలనం సృష్టించింది. వాషింగ్టన్ డీసీలోని హిల్టన్ హోటల్‌లో వైట్‌హౌస్ కరెస్పాండెంట్స్ డిన్నర్ అత్యంత వైభ వంగా జరుగుతుండగా.. ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించడంతో అక్కడ ఉన్నవారంతా భయభ్రాంతులకు గురయ్యారు.కాల్పుల శబ్దం వినిపించగానే అధ్యక్షుడి రక్షణ విభాగం (సీక్రెట్ సర్వీస్) మెరుపు వేగంతో స్పందించింది. వేదికపై ఉన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్, ఉపరాష్ట్రపతి జేడీ వాన్స్‌లను రక్షణ కవచంలా చుట్టుముట్టి వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ అనూహ్య ఘటనతో ప్రతిష్ఠాత్మక డిన్నర్ కార్యక్రమం అర్ధాంతరంగా నిలిచిపోయింది.హంతక ముఠాల దాడులు కొత్తేమీ కాదు: ట్రంప్‌ఘటన జరిగిన కొద్దిసేపటికే వైట్‌హౌస్ ప్రెస్ బ్రీఫింగ్ రూమ్ నుంచి ట్రంప్ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గత స్మృతులను గుర్తు చేసుకుంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన రిపబ్లిక్‌పై హంతకులు దాడికి ప్రయత్నించడం గత రెండేళ్లలో ఇది మొదటిసారి కాదు. కానీ ఇలాంటి క్లిష్ట సమయంలో అందరూ ఏకమవ్వడం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. భయానక వాతావరణంలోనూ ప్రశంసించారు.

# రేపటికల్లా ఎక్కడా నో స్టాక్ బోర్డులు కనిపించకూడదు

: సీఎం చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి :**ఏపీలో పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డుల ప్రదర్శన నేపథ్యంలో అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రేపటికల్లా రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ సరఫరా పెరగాలని సీఎం అన్నారు. ప్రజలు ఇబ్బం దులు పడకుండా చర్యలు తీసుకోండని అధికారులకు సూచనలు చేశారు. అలాగే పెట్రోల్ బంకులకు క్రెడిట్ ఆప్షన్ ఎందుకు ఇవ్వ డం లేదని హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ ప్రతినిధులను నిలదీశారు. ఇంధన విషయంలో ప్రజలు, ప్రభుత్వాన్ని ఇబ్బందిపెడితే అనుమతుల విషయంలో పునరా లోచించాల్సి వస్తుందని సీఎం చంద్రబాబు హెచ్చ రించారు. తనకు నివేదికలు వద్దని, రేపటిలోగా ఎక్కడా నో స్టాక్ బోర్డులు కనిపించవద్దని తెలిపారు.అలాగే ఏపీలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరత సమస్యను పరిష్కరించేందుకు టాస్క్ ఫోర్స్, కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు




అన్నారు. ప్రైవేట్ ఆపరేటర్లు కూడా సప్లయ్ నిలిపివేయడంతో సమస్య తీవ్రమైందని కలెక్టర్లు ఈ మేరకు సీఎంకు వివరించారు. రాష్ట్రంలోని ప్రతీ బంక్ వద్ద రెవెన్యూ, పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే బ్లాక్ లో అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తెల్లారేసరికి ఎక్కడా నో స్టాక్ బోర్డులు కనిపించకూడదని సీఎం చంద్రబాబు ఆదేశాల్లో పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది కలకుండా క్రెడిట్ సమ స్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.మరోవైపు పార్వతీపురం, శ్రీకా కుళం, కోనసీమ జిల్లా కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు తాజాగా టెలీ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. మూడు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ సరఫరాపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష జరిపారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బంకుల్లో నిల్వలు, డిమాండ్ పరిస్థితిపై సమీక్షలో సమగ్రంగా చర్చలు జరిపారు. అలాగే బంకుల పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి.పోటీ పరీక్షలపై అవగాహన పెంపొందించుకుని జీవి తంలో స్థిరపడాలి.మెరుగు మధు.





**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:**
పదో తరగతి పూర్తి చేసిన విద్యా ర్థులకు అందుబాటులో ఉన్న అవ కాశాలపైఅవగాహన కల్పించే ఉద్దే శంతో,స్థానిక శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలలో మైత్రి అకాడమీ,నల్ల గొండ ఆధ్వర్యంలో,ట్రస్మా సహకా రంతో ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో పదో తరగతి అనం తరం అందు బాటులో ఉన్న వివిధ డిప్లమా కోర్సులు మరియు రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించే ఎంట్రెన్స్ పరీక్షలపై సమగ్ర అవగా హన కల్పించారు.ఈ సందర్భంగా మైత్రి అకాడమీ చైర్మన్ ఫార్ములా అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పదో తరగతి తర్వాత విద్యార్థు లు జెఇఇ, ప్లాస్టిక్ టెక్నాలజీ,పాలి టెక్నిక్ వంటి ఎంట్రెన్స్ పరీక్షల ద్వారా డిప్లమా కోర్సుల్లో ప్రవేశా లు పొందే అవకాశాలు విస్తారంగా ఉన్నాయని తెలిపారు.విద్యార్థులుసరైన మార్గదర్శకత్వం తో ముందుకు సాగితే,మంచి భవి ష్యత్తును నిర్మించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.శ్రీ వైష్ణవి జూనియర్కళాశాల ప్రిన్సి పల్ మధిర మల్లేశం మాట్లాడుతూ ఇలాంటి పోటీ పరీక్షల అవగాహన తరగతులను విద్యార్థులు విని యోగించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టస్మా జిల్లా అ ధ్యక్షులుపాలకూర వెంకటేశం,కళా శాల ఉపన్యాసకులు కే సాయిరాం స్వామి,నరసింహ తిరుపతి శ్రీనివాస్,రవికుమార్ పాల్గొన్నారు.

# భువనగిరి పురపాలక సంఘుఆధ్వ ర్యంలో హ్యాపీ సండే.









**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:**
నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పా లన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కా ర్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో నేడు పురపాలక సంఘం ఆధ్వ ర్యంలో హ్యాపీ సండేలో భాగంగా యోగ కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తంగళ్ళపల్లి శ్రీ వాణి రవికుమా ర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్,చైర్ చైర్మన్ మాట్లాడుతూ. నేడు నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమంలో యోగ నిర్వహించి నందుకు చాలా సంతోషకరంగా ఉందని,ప్రతి ఆదివారంకూడా అం దరూ హ్యాపీగా సండేని జరుపుకో వాలని,ఈ యోగకార్యక్రమం నిర్వ హించడంవల్ల ప్రస్తుత యువతకు ఆసనాల గురించి వివరించడం జ రిగిందని ప్రతి ఒక్కరు తమ ఆరో గ్యం కొరకుతప్పనిసరిగా కొంత స మయం వెచ్చించి యోగా చేసు కో వాలనిఆవిధం గాచేసుకుంటే మన ఆరోగ్యంను మనమే కాపాడుకున్న వారమవుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వై కొండల్ రావు,యోగ గురువులు లక్ష్మణ్, వార్డు సభ్యులు,మున్సిపల్ అధికారులు,నాయకులు,ప్రజాప్రతిని ధులు,ప్రజలు మరియు సిబ్బంది అందరూ కూడా హాజరయ్యారు.

# చంద్రబాబు డైరెక్షన్ రేవంత్ రెడ్డి యాక్షన్

**- ప్రతి పక్షాల మౌనం బిసి బహుజనులకు అన్యాయం**
**- మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్ జాతీయ అధ్యక్షులు జాతీయ బిసి మహాసభ**




**హైదరాబాద్:** ఎందరో బలిదానాలు, ఆత్మ త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం మరోసారి తీవ్ర సంక్షోభానికి గురవుతోంది. ప్రజా పాలన అన్నది ప్రస్తుతం పేరుకు మాత్రమే కొనసాగుతున్నది. చూస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం కొలువు తీరినప్పటికీ పాలన అంతా పక్క రాష్ట్రంలో కొలువు తీరిన టీడీపీ చీఫ్, సీఎం నారా చంద్రబాబు నాయుడు కనుసన్నలలోనే రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నాడు. ఇది నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మ గౌరవానికి భంగం కలిగిస్తున్నది. గతంలో ఎన్నడూ లేనంతగా తెలంగాణ నానా తంటాలు పడింది. నిధులు, నియామకాలు, నీళ్ల ట్యాగ్ లైన్ తో నినాదం ఉద్యమమై ఉవ్వెత్తున ఎగిసి పడింది. చివరకు గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆనాటి యూపీఏ సర్కార్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వక తప్పలేదు. చివరకు తెలంగాణ ఉద్యమం పేరుతో తెలంగాణ పార్టీగా అవతరించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఎనిమిదేళ్ల పాటు పాలన సాగించింది. గతంలో దొరల దాష్టీకాలను, ఆనాటి జ్ఞాపకాలను తిరిగి తీసుకు వచ్చేలా చేసింది. ఆ తర్వాత టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ పార్టీగా ప్రకటించిన కేసీఆర్ పాలన ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ ను ఎదుర్కొనే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందని జనం నమ్మారు. చివరకు ప్రత్యామ్నాయంగా, గత్యంతరం లేని పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ (ప్రస్తుతం ఇది టీడీపీ కాంగ్రెస్ గా మారింది) కి పవర్ ను అప్పగించారు. ఆచరణకు నోచుకోని హామీలతో జనాన్ని నమ్మించారు. ఆ తర్వాత తెలంగాణను పట్వేల్, పట్వారీ, రెడ్ల పాలనకు తెర తీశారు. రాష్ట్ర జనాభాలో 80 శాతానికి పైగా ఉన్న బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీల జనాభాను కాదని కేవలం 11 శాతంగా ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వాళ్లు ఇప్పుడు రాజ్యం ఏలుతున్నారు. రాష్ట్రంలో దొరల పాలన ముగిసింది.కానీ అత్యంత దురంహకారానికి, దాష్టీకానికి కేరాఫ్ గా మారిన రెడ్డి రాజ్యం రాజ్యం ఏలుతోంది. ఫక్తు ఇప్పుడు రియల్ ఎస్టేట్ సర్కార్ కొనసాగుతోంది. ఇక పేరుకు రేవంత్ రెడ్డి సీఎం అయినప్పటికీ మొత్తం ఆంధ్రప్రదేశ్ కు చెందిన కమ్మ సామాజిక వర్గాలకు చెందిన వారి పెత్తనం కొనసాగుతోంది. ఇక ప్రశ్నించాల్సిన, నిలదీయాల్సిన ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. కార్పొరేషన్ పదవుల్లో, కీలకమైన మంత్రివర్గంలో, రాష్ట్రంలోని 35కి పైగా ఉన్న ప్రభుత్వ శాఖలు అన్నీ 90 శాతానికి పైగా రెడ్ల సామాజిక వర్గానికి చెందిన వారే కొలువు తీరారు. విచిత్రం ఏమిటంటే ఐఏఎస్ లు, ఐపీఎస్ లు , ఇలా నిర్ణయాత్మక పాత్రల్లో సైతం ఏపీకి చెందిన వారిదే పెత్తనం కొనసాగుతోంది. ఇక బీజేపీ సైతం మౌనం వహించడం, సీఎంకు వంత పాడటంలోనే ఎక్కువ కాలం గడుపుతున్నారు ఎమ్మెల్యేలు, ఎంపీలు. మరోసారి తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడింది. ఇప్పుడు గతంలో ఉమ్మడి ఏపీలో ఉన్న పరిస్థితులే దాపురించాయి. ప్రజలారా కులాల పేరుతో మనల్ని విడదీసి పవర్ ను, పదవులను అనుభవిస్తూ వస్తున్న ఈ ప్రమాదాన్ని మనం ఎదుర్కోవాల్సిన అవసరం ఉన్నది. లేక పోతే నష్ట పోయేది మనమే..ఉమ్మడి పాలమూరు జిల్లానే.

## సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా జీ. ముకుంద రెడ్డి నేడు బాధ్యతలను స్వీకరించారు.





**హైదరాబాద్:** ప్రస్తుత స్పెషల్ కమిషనర్ గా ఉన్న సిహెచ్ ప్రియాంకను బదిలీ చేయడంతో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గా ఉన్న ముకుంద రెడ్డిని సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నేడు సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ తో పాటు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా కూడా ముకుంద రెడ్డి బాధ్యతలను స్వీకరించారు .

# రంగ రంగ వైభవంగాశ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కళ్యాణం.



**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:**
భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలోశ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాం బ కళ్యాణ మహోత్సవం అంగరం గ వైభవంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

# ప్రజాప్రతినిధులుపరి రక్షణ.

ప్రజల చేత ప్రజల కొరకు ప్రత్యేక నిధులుగా ఎన్నుకోబడిన వ్యక్తులకు ప్రభుత్వపరంగా రక్షణ కల్పించాలని ఏ రాజ్యాంగం లో రాసి ఉందో చెప్పాలి.నిజమైన ప్రజా ప్రతినిధుల కోసం వారిని కాపాడుకోవడం కొరకు ప్రజలే రక్షకులుగా మారుతారు ఆ అవసరం ఉందని అనుకున్నప్పుడు.స్వాతంత్రానంతరం చట్ట సభల్లో పనిచేసిన ప్రజాస్వామిక వాదులు ప్రజా ప్రతినిధులుగా ఉన్న గౌతు లచ్చన్న,పుచ్చలపల్లి సుందరయ్య నిన్న మొన్నటి వరకున్న గుమ్మడి నర్సయ్య లకు సంబంధించినంత వరకు ప్రభుత్వ అంగరక్షకులు ఉన్నట్టుగా దాఖలాలు లేవు.సదర్ నేతలు ప్రభుత్వ,ప్రైవేట్ కార్యక్రమాలకు వెళ్లినప్పుడు కూడా చడీ చప్పుడు లేకుండా సాధారణ వ్యక్తులకు మాదిరి వచ్చిపోయే వారు.ట్రాఫిక్ ఆంక్షల తో సామాన్య జనం కు వారి దైనందిన పనులకు వెళ్ళే సమయం లో రవాణా అసౌకర్యాలు కూడా ఉండేవి కావు.ప్రస్తుతం ప్రజా సంక్షేమమే మా ధ్యేయం అంటూ ప్రచారం చేసుకుంటున్న మాటల మరాఠీ చేష్టలతో ఓట్లు కొల్లగొట్టి సామ దాన దండ మాయోపాయాలతో ప్రజా ప్రతినిధులుగా ముద్ర వేయించుకొని చట్ట సభలో ప్రవేశించి పాలకులుగా చెలా మణి ఔతున్నారు.ప్రజలకి వారు చేసిన,చేస్తున్న తప్పులు అవినీతి అక్రమాలు తెలిసి నిలదీస్తారేమో అనే భయంతో తమ చుట్టూ ప్రజల సొమ్ముతో ఉద్యోగం చేస్తున్న రక్షక దళాల వారిని తమని కాపాడుకోవడం కోసం నియమించుకుంటున్న సందర్భం నేడు.ఈ అమాత్యులు ముఖ్యమంత్రులు బయట ప్రభుత్వ,ప్రభుత్వేతర కార్యక్రమాల్లో పాల్గొనే సందర్భంలో వారు వెళ్ళే సమయం లో మార్గం లో ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ సామాన్యుల,ఉద్యోగుల కార్మికుల కు వారి వారి పనులకు వెళ్లకుండా గంటల తరబడి రహదారి ప్రవేశం నిషేధించడం ఎంతవరకు సమంజసం.ప్రజలను ఇబ్బందిపెట్టడం లో గల మర్మ మేమీ..ప్రజల కోసం శాంతియుతవాతావరణం ,దోపిడీలు ,దొంగతనాలు దౌర్జన్యాలను జరగకుండా చూడాల్సిన పోలీస్ అధికారులు ప్రజా ప్రతినిధుల రక్షణ కోసం పనిచేయడం దురదృష్టకరం.నిజంగా ప్రజాప్రతినిధులకు తమ మాన ప్రాణాలకు ముప్పు ఉందని భావిస్తే వారి స్వంత ఖర్చులతో ప్రైవేట్ రక్షకులను ,బాడీ గార్డ్స్ ఏర్పాటు చేసుకోవాలి.ఇతర దేశాల్లో ఉన్నట్టుగా వచ్చిపోయే మార్గాల్లో కూడా సాదా సీదాగా సామాన్యులవలె ఆయా కార్యక్రమాలకు వెళ్ళి రావాలే గానీ వెనకటికి రాజు వెడలె సభకు అన్నట్టుగా వెళ్ళడం ట్రాఫిక్ అంతరాయాలు కల్పించి జనాన్ని ఇబ్బందులకు గురి చేయడం ఏ మాత్రం మంచిది కాదు.ప్రజా ప్రతినిధులు ప్రజా సంక్షేమం ,వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తో కలిసి పనిచేయాలి గాని లేని సమస్యల్ని సృష్టించి సామాన్యులను సమాజాన్ని మరింత ఇబ్బందులకు గురిచేయడం అంటే సదర్ నేతల వృత్తి ధర్మానికి తిలోదకాలు ఇచ్చినట్టే...


**డా విజయకుమార్ జాతీయ అవార్డు గ్రహీత**

## రాష్ట్ర ప్రభుత్వ పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యు.ఎస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఎం. దాన కిషోర్ నేడు భాధ్యతలను స్వీకరించారు.



**హైదరాబాద్:**గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కూడా అదనపు భాధ్యతలలో దాన కిషోర్ కొనసాగుతున్నారు. అదేవిధంగా, కార్మిక, ఉపాధి, శిక్షణా శాఖ కార్యదర్శిగా దాసరి హరిచందన నేడు సచివాలయం లో భాధ్యతలను స్వీకరించారు. విపత్తుల శాఖ కార్యదర్శిగా కూడా హరిచందన అదనపు భాధ్యతలను స్వీకరించారు

## సెన్సస్ 2027 లో పాల్గొని విజయవంతం చేయండి - సీ.ఎస్ రామకృష్ణారావు




**హైదరాబాద్:**2027 సెన్సెస్ లో భాగంగా నేడు ప్రారంభమైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ రావు ఆదివారం పాల్గొని తమ వివరాలు నమోదు చేసుకున్నారు. నేడు ఉదయం తన నివాసంలో ఆన్లైన్ పోర్టల్ ద్వారా తన స్వీయ గణన పూర్తి చేసి, తెలంగాణలో సెన్సస్ ఆఫ్ ఇండియా--2027 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోలికేరి, మరియు +ఎవీజ కమిషనర్ ఆర్. వి. కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక అలా పాల్గొన్నారు.లో ప్రతి కుటుంబం లెక్కలో చేరేందుకు ముందుకు వచ్చి స్వీయ గణనలో పాల్గొనాలని సీ.ఎస్ పిలుపునిచ్చారు.

తెహెల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం
సోమవారం,
ఏప్రిల్ 27, 2026


## మహేశ్వరం నియోజకవర్గంలో వివాహ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు -- వధూవరులకు ఆశీర్వాదాలు

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్26 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహించిన పలు వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇటమోని యాదయ్య ముదిరాజ్ కుమార్తె వివాహం, మహేశ్వరం గ్రామపంచాయతీ కారోబార్ గోల్కొండ శంకర్ కుమారుడి వివాహం, దానప్ప మోహన్ కుమార్తె వివాహ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాలకు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారిగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా హాజరయ్యారు.అలాగే కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు స్వర్ణగంటి సుభాష్, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు గదగూటి హరికృష్ణ ముదిరాజ్, మహేశ్వరం గ్రామం 10వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెరాస ఆవిర్భావ సభ ఘనవిజయం -- కార్యకర్తలకు కప్పాటి పాండురంగా రెడ్డి కృతజ్ఞతలు

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్26 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సేన (తెరాస) జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, మేడ్చల్ వేదికగా నిర్వహించిన తెరాస ఆవిర్భావ సభ అద్భుత విజయాన్ని సాధించిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సభను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆయన విడుదల చేసిన ప్రకటనలో, జిల్లాలోని అన్ని మండలాలు,గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన కార్యకర్తల ఉత్సాహం, క్రమశిక్షణ ఈ సభను చారిత్రాత్మకంగా నిలిపాయని పేర్కొన్నారు. పార్టీకి "తెలంగాణ రాష్ట్ర సేన (తెరాస)" అనే పేరు పెట్టడం ద్వారా ప్రజల్లో ప్రాంతీయ భావోద్వేగం మళ్లీ బలపడిందని,ఈ నిర్ణయం అభినందనీయమని తెలిపారు.సభలో కవితక్క ప్రకటించిన "పాంచజన్యం" (విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం, వ్యవసాయం/అభివృద్ధి) కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ఈ ఐదు సూత్రాల ద్వారా సామాన్య ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రజల్లో నమ్మకం ఏర్పడిందన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని, వారికి సముచిత గౌరవం కల్పించేందుకు పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కవితక్క ప్రసంగం ప్రజల మనసులను గెలుచుకుందని, భవిష్యత్‌పై ఆమె చూపిన విజన్‌కు విస్తృత స్పందన లభించిందని తెలిపారు.రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసి, తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని కప్పాటి పాండురంగా రెడ్డి స్పష్టం చేశారు.

## వనస్థలిపురం హుడా సాయినగర్ కాలనీలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



**ఎల్బీనగర్, ఏప్రిల్ 26,తేహెల్కాప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. వాసవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, అధ్యక్షులు సునీల్ కుమార్ గుప్తా,అధ్యక్షులు కిరణ్ కుమార్ గుప్తా,ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ గుప్తా,కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్తా,ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ గుప్తా,సుధాకర్ గుప్తా,సహాయ కార్యదర్శి కిరణ్ గుప్తా,మల్లికార్జున గుప్తా,నిర్వాహ కార్యదర్శి ఆనంద్ గుప్తా మరియు స్థానిక నాయకులు,కాలనీవాసులు,మహిళలు,యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ జావేద్ హబిబ్స్ మల్లాపూర్ లో సందడి చేశారు

**- ప్రతి రోజు తలస్థానము చేయడం మరియు ఆయిల్ పెట్టుకోవడం ద్వారా హెయిర్ ఫాల్ మరియు డాండ్రఫ్ తగిచ్చవచ్చు...జావేద్ హబిబ్స్**








**హైదరాబాద్:** జావేద్ హబిబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ ఫ్యామిలీ సలొన్ ని సికింద్రాబాద్ లోని మల్లాపూర్ లో ప్రారంభించింది. ఈ సలోన్ ను భారతదేశంలోని హెయిర్ కట్టింగ్ లో లెజండ్ గా గుర్తింపు పొందిన జావేద్ హబీబ్ మరియు ఎం.ఎల్.ఏ మరియు గవర్నమెంట్ విప బీర్ల ఐలయ్య ప్రారంభించారు.భారత్ దేశంలో 29రాష్ట్రంలలో 130 సిటీస్ పైగా సలోన్స్ ఉన్నాయి ఈరోజు 102 సలోన్ ని తెలంగాణ లోని మల్లాపూర్ లో ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల మాస్టర్ ఫ్రాంచైజ్ నిర్మాహకులు తేజ దేవిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఫ్రాంచైజ్ నిర్వహకులు భాగ్యవతి మరియు మల్లేషం పాల్గొన్నారు.ఈ సందర్భంగా సలోన్ నిర్వహకులు భాగ్యవతి మరియు మల్లేషం మాట్లడుతూ మేం ఈ సలొన్ ని కేవలం ప్రజలు కనిపించే విధానం లో మార్పు తెసుకురావటానికి మాత్రమే కాదు జీవితం పట్ల వారి దృక్పథం లో కూడా మేం మార్పులు తీసుకరానున్నం...! మా కస్టమర్లు అంతర్గతంగా కూడా అందాన్ని అనుభవించాలని కోరుకుంటున్నాశీ. జావేద్ హబిబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ ఫ్యామిలీ సలొన్ ప్రతెక్యమేన గ్రూమింగ్ సేవలని సెలెబ్రిటిలు మరియు స్టార్ లకి సర్వం సిద్ధం చేయటంతో పాటుగా చిక్ మరియు ట్రెండ్ హెయిర్ కేర్, స్కిన్, బాడీ కేర్ సేవలని విస్తరించిది. వీటిలో హెయిర్ కలరింగ్, గ్రూమింగ్ సేవలు అయినటువంటి హెయిర్ స్టైలింగ్, మానిక్యుర్, మేకప్, హెయిర్ గ్రూమింగ్ ఉన్నాయి అని తెలిపారు

# మెగా జాబ్ మేళాకు శ్రీకారం చుట్టి న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమా ర్ రెడ్డి.




**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**
భువనగిరి నియోజకవర్గంలో నిరు ద్యోగ సమస్యను తగ్గించి యువత కు విస్తృతంగా ఉపాధి అవకాశా లు కల్పించాలనే లక్ష్యంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలి పారు.ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ...సామాజిక బాధ్యతగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ భారీ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.మే 8,9,10 తేదీలలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ హై స్కూల్ ప్రాంగణంలో ఈ జాబ్ మే ళా నిర్వహించబడనుంది. భువనగిరి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువత కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపుని చ్చారు.ఈ మెగా జాబ్ మేళాలో దేశవ్యా ప్తంగా ప్రముఖ కంపెనీలు పలురం గాల్లో ఉద్యోగ అవకాశాలను క ల్పించనున్నాయి.సుమారు 20కి పైగా సంస్థలు పాల్గొని 3500కి పై గా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.అర్హతలు 10వ తరగతి,ఇంటర్, డిగ్రీ,డిప్లొమా,ఐటీఐ ఇంజనీరింగ్ ఇతర టెక్నికల్ అర్హతలు జీతం ?12,000 నుండి ?40,000 వరకు (అర్హతలు,నైపుణ్యాల ఆధారంగా)యువత స్వయం ఆధారితంగా ఎ దగాలంటే ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవడం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా వేలాది మంది యు వతకు నేరుగా ఉద్యోగాలు లభిం చే అవకాశం ఉందని తెలిపారు.అభ్యర్థులు తమ రిజ్యూమ్,ఆధా ర్ కార్డ్,పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు,విద్యార్హతల సర్టిఫికెట్లు తీసుకొని హాజరు కావాలని సూచించారు. ముందస్తు నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుం దని తెలిపారు. భువనగిరి నియోజకవర్గాన్ని ఉపా ధి అవకాశాల కేంద్రంగా అభివృద్ధి చేయడం,నిరుద్యోగ యువతకు స్థి రమైన జీవనోపాధి కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చ?

# శ్రీ మద్విరాట్ వీరబ్రహేంద్రస్వాము ల వారి కళ్యాణం,ఆరాధన మహో త్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుం భం అనిల్ కుమార్ రెడ్డి.






**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**
భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పట్టణంలోనినల్గొం డ చౌరస్తా వద్ద గల హనుమాన్ దేవాలయం ఆవరణలోని బ్రహ్మం గారి దేవాలయంలో నిర్వహించిన శ్రీ మద్విరాట్ వీరబ్రహేంద్రస్వాము ల వారి కళ్యాణం,ఆరాధన మహో త్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని ద ర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించి ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయ కమిటీ సభ్య లు,భక్తులతో కలిసి మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజల శ్రేయస్సు ప్రాంత అభివృద్ధి కోసం స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండా లని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ వేడుకలో భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు,కౌన్సిల ర్లు,మండల ప్రజాప్రతినిధులు, స్థా నిక నాయకులు,ఆలయ నిర్వాహ క కమిటి సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ నమూనా దేశానికి మార్గదర్శి

## చండీగఢ్‌లో చింతన్ శివిర్‌లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చండీగఢ్, ఏప్రిల్ 26:**





సామాజిక న్యాయం, సమగ్ర సంక్షేమం, బలహీన వర్గాల సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చండీగఢ్‌లో ఆదివారం నిర్వహించిన చింతన్ శివిర్--2026 సదస్సులో ఆయన పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సదస్సులో సామాజిక న్యాయం, సంక్షేమ పథకాల సమర్థ అమలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం "సమానత్వం--సాధికారత--స్వాభిమాన జీవితం" లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. సోషల్ వెల్ఫేర్ శాఖను "ఎస్సీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్"గా పునర్నామకరణం చేయడం దళితుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టికి నిదర్శనమని తెలిపారు.విద్యా రంగంలో కీలక నిర్ణయంపోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్స్ కింద రూ.574.74 కోట్లు వెచ్చించి 3,39,731 మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. ప్రీ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్స్ ద్వారా రూ.66.31 కోట్లు ఖర్చు చేసి 73,666 మంది విద్యార్థులకు సహాయం అందించారని చెప్పారు.డా. బి.ఆర అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి కింద రూ.103.49 కోట్లు వెచ్చించి 564 మంది విద్యార్థులకు విదేశీ విద్య అవకాశాలు కల్పించామని వివరించారు. టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్స్ కోసం రూ.24.53 కోట్లు ఖర్చు చేసి 2,426 మంది విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ కోచింగ్ అందిస్తున్నట్లు తెలిపారు.వసతి, సంక్షేమం, మహిళా సాధికారతఎస్సీ హాస్టల్స్ నిర్వహణకు రూ.628.42 కోట్లు వెచ్చించి 2,26,950 మంది విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.

కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 47,539 మంది లబ్ధిదారులకు రూ.476.15 కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. కులాంతర వివాహాల ప్రోత్సాహకంగా 1,723 జంటలకు రూ.43.06 కోట్లు అందించామని వివరించారు.ఆర్థిక సధికారత -- యువతకు అవకాశాలు"రాజీవ్ యువ వికాసం" ద్వారా బ్యాంక్ లింక్డ్, నాన్ బ్యాంక్ పథకాల కింద సబ్సిడీలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణల ద్వారా యువతను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.చట్టపరమైన రక్షణ ఛ చారిత్రాత్మక నిర్ణయాలుచట్టం కింద డిసెంబర్ 2023 నుంచి రూ.31,763.63 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి రూ.40,231.62 కోట్ల కేటాయింపు జరిగిందన్నారు.అట్రాసిటీ చట్టాల అమలుకు ప్రత్యేక కోర్టులు, మొబైల్ కోర్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. "తెలంగాణ ఎస్సీ రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్స్ యాక్ట్, 2025" అమలు ద్వారా సమాన అవకాశాల కోసం చారిత్రాత్మక అడుగు వేసినట్లు పేర్కొన్నారు.విద్యా సంస్థలు -- జాతీయ స్థాయిలో గుర్తింపు కింద 268 విద్యాసంస్థల్లో 1,52,701 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఞాజలో 97.71% ఉత్తీర్ణత సాధించి, విశేష ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు.డిజిటల్ పాలన ఛ పారదర్శకత

ఈ-ఆఫీస్, విధానాల ద్వారా నిధులను నేరుగా లబ్ధిదారులకు చేరవేస్తూ పారదర్శకతను పెంచుతున్నామని తెలిపారు. జియో ట్యాగింగ్, రియల్ టైమ్ మానిటరింగ్ ద్వారా పథకాల అమలు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమం -- సమగ్ర దృష్టిదివ్యాంగుల కోసం "చేయూత" పింఛన్ కింద 4.74 లక్షల మందికి నెలకు రూ.4,016 చెల్లిస్తూ సంవత్సరానికి రూ.2,288 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సహాయక పరికరాల పంపిణీ కోసం రూ.50 కోట్లు ఖర్చు చేసి 7,570 మందికి అందించామని చెప్పారు.

వృద్ధుల కోసం 16.36 లక్షల మందికి పింఛన్ల రూపంలో సంవత్సరానికి రూ.3,958 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డే కేర్ సెంటర్లు, వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల కోసం 32 "మైత్రి క్లినిక్స్", నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, స్వయం ఉపాధి కోసం సబ్సిడీలు అందిస్తున్నామని వివరించారు.మత్తు పదార్థాల నియంత్రణలో చర్యలురాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాల ద్వారా 2.47 కోట్ల మందికి చేరువయ్యామని, 36 ప్రభుత్వ ఆసుపత్రుల్లో వ్యసన చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు.కేంద్ర-రాష్ట్రాల సమన్వయంపై దృష్టిసామాజిక న్యాయం రంగంలో కేంద్ర-రాష్ట్రాల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని మంత్రి సూచించారు. డిజిటల్ విధానాల వినియోగంతో సంక్షేమ పథకాల అమలులో వేగం, పారదర్శకత మరింత బలోపేతం కావలసిన అవసరముందున్నారు.ఈ చింతన్ శివిర్ రాష్ట్రాల మధ్య ఉత్తమ విధానాలు పరస్పరం మార్పిడి, సమన్వయానికి సమర్థ వేదికగా నిలిచిందని మంత్రి అడ్లూరి అభిప్రాయపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం సంక్షేమాన్ని కేవలం పథకాల అమలుగా కాకుండా --- సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనంగా భావిస్తూ ప్రతి వర్గానికీ అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు.ప్రతి పౌరుడు గౌరవంగా జీవించాలి" అనే లక్ష్యంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు.

## జనగామ చౌరస్తాలో ఆర్టీసీ కార్మికుల సంబరాలు: ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**(జనగామ ఏప్రిల్ 26 తెహెల్క న్యూస్ జనగామ ప్రతినిధి )జనగామ జిల్లా**



ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో, వారి సమ్మె విరమణను పురస్కరించుకుని జనగామ చౌరస్తాలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, ఆర్టీసీ కార్మికులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లకావత్ ధన్వంతరి లక్ష్మీనారాయణ (డిసిసి అధ్యక్షులు) శ్రీమతి కడకంచి బాలమణి శ్రీనివాస్ (జనగామ మున్సిపల్ చైర్మన్),అభి గౌడ్(=ూూ మెంబర్) కంచ రాములు సత్యనారాయణ బాల్ రెడ్డి మరియు ఈ సంబరాల్లో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆర్టీసీ కార్మికులు పాల్గొని ప్రభుత్వం పట్ల తమ కృతజ్ఞతను చాటుకున్నారు.

## జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ లో మూడు రోజుల పాటు జరిగిన ఖేలో ఇండియా-చింతన్ శివిర్ కార్యక్రమం పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ వీణ సోనీ బాలాదేవి



**జమ్మూకశ్మీర్ :** క్రీడల్లో భారత్ ను గ్లోబల్ గా అగ్రగామిగా నిలపాలని నిర్ణయించిన చింతన్ శివీర్ క్రీడలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్న చింతన్ శివీర్ కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని సంకల్ప పత్రాన్ని విడుదల చేసిన చింతన్ శివీర్ క్రీడల అభివృద్ధి కోసం కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని కేంద్రానికి తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి ఇప్పటికే క్రీడల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం ప్రత్యేక పాలసీ తీసుకొచ్చి ముందుకు సాగుతుందని కేంద్ర ప్రభుత్వానికి వివరించిన మంత్రి వాకిటి శ్రీహరి కేంద్రం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఖేలో ఇండియా నుంచి తెలంగాణకు అధిక నిధులు కేటాయించాలని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయను కోరిన మంత్రి వాకిటి శ్రీహరి

# మహేశ్వరంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఘన ప్రారంభం.





**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్26 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**
మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు,శ్రీ గణపతి స్వామి,స్పటిక లింగంతో కూడిన సరస్వతి దేవి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ట కూడా వైభవంగా జరిగింది.కార్యక్రమంలో భాగంగా భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు.ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేశు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జనగామ డిసిపి ఆఫీసులో ఘనంగా వాసవి మాత జయంతి

**- వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన డీసీపీ రాజా మహేంద్ర నాయక్.**



**(జనగామ ఏప్రిల్ 26 తెహెల్క న్యూస్ జనగామ ప్రతినిధి)** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని డిసిపి ఆఫీసులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆఫీస్ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ రాజా మహేంద్ర నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఆర్య వైశ్యులు సమాజంలో ఎన్నో రకాలైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు ఎంతో మహత్తరమైనటువంటి సేవా కార్యక్రమాలతో పేద కుటుంబాలకు సహాయం చేస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు మున్ముందు కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఆర్యవైశ్యులందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలని తెలియజేశారు.వాసవి మాతకు నివాళ్లు అర్పించిన వారిలో పిసి కె. సంపత్, జి.ప్రసాద్, తాటికొండ రవి, డ్రైవర్ శ్రీను, గన్మెన్ శ్రీను, ఏ ఆర్ గాడ్ సిబ్బంది పాల్గొన్నారు

# నాగోల్ గౌడ సంఘం అధ్యక్షుడిగా బద్ధం వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక.





**ఎల్బీనగర్,నాగోల్,ఏప్రిల్ 26,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**
నాగోల్ గౌడ సంఘం ఎన్నికలో బద్ధం వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బద్ధం వెంకటేష్ గౌడ్ పానల్ కు ఎన్నికల ఫోర్ మెన్ కమిటీ సభ్యులు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బద్ధం ధనంజయ గౌడ్, కట్ట ఈశ్వరయ్య గౌడ్, కోలాన్ నరసింహ గౌడ్ నియామక పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఫోర్ మెన్ కమిటీ మాట్లాడుతూ. అందరి సంతకాలను పరిగణలోకి తీసుకొని మెజార్టీ ఓట్లు 230, ఉన్న కారణంగా బద్ధం వెంకటేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా తీర్మానించామని అన్నారు. గతంలో కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఈసారి కూడా అదే విధంగా తీర్మానించామని తెలిపారు. అనంతరం అధ్యక్షుడు బద్ధం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గౌడ సోదరులకు, ఫోర్ మెన్ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ సభ్యులు ఉపాధ్యక్షులు రాగిరి సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కంది గంటి కన్నా గౌడ్,,సంయుక్త కార్యదర్శి రావుల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా దంతూరి జయశంకర్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా బంగారు కృష్ణ గౌడ్, పల్లె వెంకటేష్ గౌడ్,ప్యానల్ సాక్షి సభ్యునిగా బద్ధం నరేందర్ గౌడ్,కోలన్ చంద్రశేఖర్ ఆజాద్,గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లందు ప్రెస్ క్లబ్ కార్డును ఆవిష్కరించిన ఇల్లెందు శాసనసభ్యులు కనకయ్య

**– ప్రజలకు అన్యాయం జరుగుతే నిగ్గు తేల్చే విధంగా పాత్రికేయులు ప్రయత్నం చేయాలి**





**ఇల్లందు న్యూస్ :-** ప్రభుత్వాలు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ఆ ప్రాంత అభివృద్ధిని జరుగుతున్న తీరును పాత్రికేయులు తమ కలం ద్వారా నిజాలు రాయాలని, ప్రజలకు అన్యాయం ఏమాత్రం జరిగినా నిగ్గు తేల్చేవిదంగా విధంగా పాత్రికేయులు పనిచేయాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇల్లందు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గుర్రం రాజేష్, సిహెచ్.సంతోష్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు మాటేటి మధు, ప్రధాన కార్యదర్శి తాడూరు శేఖర్, కోశాధికారి గౌరీశెట్టి విజ్ఞాన్, ఉపాధ్యక్షులు ఆవుల భాస్కర్, కల్లేపల్లి రవి, సహాయ కార్యదర్శులు షేక్ రఫీ,,గూగులోత్ రాజేష్, షేక్ చాంద్ పాషా, శివశంకర్, ప్రచార కార్యదర్శి దాస్యం సురేంద్రబాబు మిగతా కార్యవర్గ సభ్యులు కమిటీ మెంబర్లు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను కలిసి ఆయన చేతుల మీదుగా ఇల్లందు ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సెల్ ఫోన్ నెంబర్ల డైరీలను ఆవిష్కరిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ గతంలో పేపర్ కు మండలానికి పట ్టణానికి ఒకే వారు ఉండేవారని, నేడు పేపర్లు పెరిగి నేడు అనేక పత్రికలు రావడం మూలంగా నిజాన్ని వెలికి తీసే బాధ్యత నేడు ఎక్కువ మందికి లభించిందన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఆ ప్రాంత అభివృద్ధి పట్ల సర్పంచులు జడ్పీటిసిలు ఎంపీపీలో ఎమ్మెల్యేలు వారికున్న బాధ్యతను విధానాన్ని మరిచిపోయి పని చేసినప్పుడు ఏ మాత్రం తేడా చూపించినప్పుడు ప్రజలకు జవాబు దారిగా నిజాన్ని నిగ్గు తెల్చే విధంగా తమ కలం పని చేయాలని శాసనసభ్యులు కోరం కనకయ్య తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ మంచికి మంచి చెడు చెడు రాసే విధంగా ప్రయత్నం చేయాలని ఒక సూచన చేస్తున్నానని అని ఆయన తెలిపారు. నాయకులకు విలేకరులకు నిజాలు అబద్ధాలు రెండు ఉంటాయని కానీ ప్రజలకు మాత్రం నిజాలే తెలపాలని నిజాలే వారికి కావాలని నిజం మాత్రమే విలేకరులు చెప్పాలని అని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధిలు పాత్రికేయులు ప్రజల కోసం పని చేయాలని ఏదన్నా రహదారి వేసిన సంక్షేమ పథకం గురించి చెప్పిన అది ఆ ప్రాంతం వరకే ఉంటుందని, పాత్రికేయులు రాసే వార్త గల్లి నుంచి ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి చేరవేసే విధంగా పాత్రికేయుల కృషి చేయాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిగా వుంటూ ప్రజలకు ఏ విధమైన అన్యాయం జరిగినా నిగ్గు తేల్చే విధంగా ప్రతి పాత్రికేయుడు ప్రయత్నం చేయాలి అని తెలిపారు. డి. వీరన్న,మహేందర్ రెడ్డి, అబ్బూరి డానియల్, బ త్తుల రాధాకృష్ణ, కే.సతీష్, వి.రాజు ఎస్ ప్రసాద్, ఐ ఎన్ టియు సి నాయకులు గోచికొండ సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

# నల్లకుంట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు





**హైదరాబాద్ : ఏప్రిల్ 26;**
శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జన్మదినోత్సవం సందర్భముగా ఆర్యవైశ్య సంఘం నల్లకుంట వారి ఆధ్వర్యంలో కల శాలతో శివం రోడ్ శ్రీ కుసుమ హరనాథ్ దేవాలయం
నుండి శ్రీ షిర్డీ సాయిబాబా సంస్థాన్ వరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఊరేగింపు మరియు రథయాత్ర కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు
అనంతరం అమ్మవారికి నిర్వహించిన అభిషేకం కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, సెక్రటరీ అంజన్ కుమార్, కోశాధికారి శివకుమార్, యాదగిరి మాజీ అధ్యక్షులు లింగ ప్రకాష్ పాల్గొన్నారు సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ అంజన్ కుమార్ కోరుకున్నారు.

# జనగామలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం ప్రారంభించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**(జనగామ ఏప్రిల్ 26 తెహెల్కా న్యూస్ జనగామ ప్రతినిధి**
జనగామ నియోజకవర్గ పరిధిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని, లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహప్రవేశాలు చేయించి, ఇండ్లను ప్రారంభించారు.ఎంపీ చామల జనగామ పట్టణంలోని 21వ వార్డుతో పాటు, కుటిగల్ గ్రామం మరియు రెడ్యా నాయక్ తండా లలో పర్యటించారు. అక్కడ పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లకు రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాలను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కడకంచి బాలమణి శ్రీనివాస్ (జనగామ మున్సిపల్ చైర్మన్) కౌన్సిలర్లు అండాలు ,భరద్వాజ్, అనిత ,జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, కంచరాములు, బాల్ రెడ్డి, కొండల్ రెడ్డి,వార్డు ప్రజలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంపీ ఘనస్వాగతం పలికారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష రూపాయల (100 000) ఎల్ ఓ సి ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత.



**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 26**
కూకట్పల్లి నియోజకవర్గం కూకట్పల్లి డివిజన్ దయరుగూడ కు చెందిన జిల్లెల రాణి (56) నరేందర్ రెడ్డి కి నరాల వీక్నెస్ వల్ల కుడి కన్ను కు చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు ని సంప్రదించగా, టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిది కి దరఖాస్తు చేయించడం జరిగింది.. వారికి ఒక లక్ష రూపాయలు 1,00,000/- ఎల్ ఓ సి మంజూరు అవ్వడం జరిగింది. ఈ ఎల్ ఓ సి లెటర్ ను బండి రమేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలొ మేకల రమేష్, గాలి బాలాజీ, మేకల సుదర్శన్, గంధం రాజు, తూలిలక్ష రూపాయల (100 000) ఎల్ ఓ సి ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత.
కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 26
కూకట్పల్లి నియోజకవర్గం కూకట్పల్లి డివిజన్ దయరుగూడ కు చెందిన జిల్లెల రాణి (56) నరేందర్ రెడ్డి కి నరాల వీక్నెస్ వల్ల కుడి కన్ను కు చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు ని సంప్రదించగా, టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిది కి దరఖాస్తు చేయించడం జరిగింది.. వారికి ఒక లక్ష రూపాయలు 1,00,000/- ఎల్ ఓ సి మంజూరు అవ్వడం జరిగింది. ఈ ఎల్ ఓ సి లెటర్ ను బండి రమేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలొ మేకల రమేష్, గాలి బాలాజీ, మేకల సుదర్శన్, గంధం రాజు, తూము సంతోష్ తదితరులు పాల్గొన్నారు. తూము సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మీ పిల్లల స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉందా.. అయితే ఈ సమస్యలు వస్తాయి జాగ్రత్త..



ఆధునిక పేరెంటింగ్‌లో పిల్లల స్క్రీన్ టైమ్‌కు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదనే ఆందోళన పెరుగుతోంది. అయితే ఇప్పుడు ఇది పిల్లల అభివృద్ధిపై ప్రభావం చూపుతున్న నిశ్శబ్ద మహమ్మారిగా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా దేశంలో పిల్లల్లో మాట ఆలస్యం కేసులు పెరుగుతుండటానికి అధిక స్క్రీన్ టైమ్ ప్రధాన కారణంగా గుర్తిస్తున్నారు. పిల్లలు మొదటి మాట పలకకముందే వారి మెదడు కమ్యూనికేషన్‌కు సిద్ధమవుతుంది. జీవితంలోని మొదటి మూడు సంవత్సరాలు మెదడు అభివృద్ధికి అత్యంత కీలకం. ఈ సమయంలో తల్లిదండ్రులతో జరిగే ప్రతి చిన్న సంభాషణ కూడా భవిష్యత్తులో మాట్లాడే సామర్థ్యానికి బలమైన పునాది వేస్తుంది. పిల్లలు మాట్లాడటం నేర్చుకోవడం పాసివ్‌గా జరగదు. వారు ముఖాముఖి సంభాషణల ద్వారా, తల్లిదండ్రుల ముఖ కవళికలకు స్పందించడం ద్వారా, శబ్దాలను అనుకరించడం ద్వారా నేర్చుకుంటారు. ఈ సహజ సంభాషణలు తగ్గి, వాటి స్థానంలో స్క్రీన్ వినియోగం పెరిగితే, పిల్లల మెదడుకు అవసరమైన కమ్యూనికేషన్ ప్రేరణ తగ్గిపోతుందని నిపుణులు తెలియజేస్తున్నారు.సరైన సమయంలో మాటలు రాకపోతే..ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్‌లు, టీవీలు, ట్యాబ్‌లు చిన్నారుల రోజువారీ జీవితంలో భాగమయ్యాయి. చాలా సందర్భాల్లో తల్లిదండ్రులు పిల్లలను శాంతపరచడానికి స్క్రీన్‌లను ఉపయోగిస్తున్నారు. ఇది తాత్కాలికంగా సహాయపడినా, దీర్ఘకాలంలో మాట అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉండడం వల్ల పిల్లలతో గడిపే సమయం తగ్గిపోతుంది. తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశాలు తగ్గిపోవడం వల్ల భాషా అభివృద్ధి దెబ్బతింటుంది. అలాగే బ్యాక్‌గ్రౌండ్‌లో టీవీ నడుస్తుండటం కూడా పిల్లల మెదడుపై ఒత్తిడిని పెంచి, మాట నేర్చుకునే ప్రక్రియను మందగిస్తుంది. పిల్లలలో మాట ఆలస్యం లక్షణాలను తల్లిదండ్రులు గుర్తించడం చాలా ముఖ్యం. ఒక సంవత్సరానికి పిల్లలు కొన్ని శబ్దాలు చేయాలి, తమ పేరును గుర్తించాలి. 18 నెలల వయస్సులో కొన్ని పదాలు పలకాలి. రెండు సంవత్సరాల వయస్సులో సులభమైన వాక్యాలు మాట్లాడగలగాలి. పిల్లలు కంటి కాంటాక్ట్ ఇవ్వకపోవడం, పేరుకు స్పందించకపోవడం, మాటల బదులు సంకేతాలతోనే కమ్యూనికేట్ చేయడం, పదాల వినియోగం తక్కువగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే, అది మాట ఆలస్యానికి సంకేతంగా భావించాలి. చాలా సందర్భాల్లో అధిక స్క్రీన్ టైమ్ ఈ సమస్యకు కారణంగా ఉంటుంది.స్క్రీన్ వినియోగాన్ని తగ్గించాలి..భారతీయ కుటుంబాల్లో న్యూక్లియర్ ఫ్యామిలీ వ్యవస్థ, బిజీ జీవనశైలి, గాడ్జెట్‌ల పెరుగుదల వల్ల స్క్రీన్ టైమ్ పిల్లల రోజువారీ జీవితంలో కీలక భాగమైంది. ఎడ్యుకేషనల్ వీడియోలు కూడా నిజ జీవిత అనుభవాలకు ప్రత్యామ్నాయం కావని నిపుణులు చెబుతున్నారు. పిల్లల ఆరోగ్యకరమైన అభివృద్ధికి చిన్న వయస్సులోనే స్క్రీన్ వినియోగంపై నియంత్రణ అవసరం. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు స్క్రీన్ టైమ్ పూర్తిగా నివారించడం మంచిది. రెండు సంవత్సరాల పైబడిన పిల్లలకు రోజుకు గరిష్టంగా ఒక గంట మాత్రమే, అది కూడా తల్లిదండ్రుల సమక్షంలో ఇవ్వాలి. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపడం, మాట్లాడడం, కథలు చెప్పడం, ఆటలు ఆడించడం వంటి కార్యకలాపాలు చేయాలి. భోజన సమయం, ఆట సమయం, నిద్ర సమయాల్లో స్క్రీన్‌లను పూర్తిగా దూరంగా ఉంచాలి. ముఖ్యంగా తల్లిదండ్రులే మంచి అలవాట్లను పాటిస్తే, పిల్లలు వాటిని అనుసరిస్తారు. పిల్లల మాట అభివృద్ధిపై సందేహం ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం అవసరం. పీడియాట్రిషన్, స్పీచ్ థెరపిస్ట్ సహాయం తీసుకుంటే సమస్యను ప్రారంభ దశలోనే నియంత్రించవచ్చు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల్లో మాట ఆలస్యం ఒక పెరుగుతున్న సమస్యగా మారుతున్నప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీన్ని నివారించడం పూర్తిగా సాధ్యమేనని
నిపుణులు సూచిస్తున్నారు.

# జనసేన పార్టీ లోకి కూకట్ పల్లి డివిజన్ యువత చేరిక




**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 26**
కెపిహెచ్బి కాలనీ 5 వ జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ చేసే మంచి పనులు వారి ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి కుకట్ పల్లి నియోజకవర్గం అడక్ కమిటీ సభ్యులు వేముల మహేష్ ఆధ్వర్యంలో కుకట్ పల్లి డివిజన్ నుండి యువత జనసేన పార్టీలో చేరారు, వారిని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ప్రేమకుమార్ పార్టీ కండువాని వేసి పార్టీ లో కి ఆహ్వానించారు. చేరిన వారు రోహిత్ గౌడ్, సాయి శ్రవణ్, భాను ప్రకాష్, రోహన్, సాయి పవన్ తేజ్, భరత్, గణేష్, వర్షిత్ తదితరులు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువతకి పార్టీ లో మంచి గుర్తింపు ఉంటుందని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తే మంచి నాయకులుగా ఎదుగుతారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు కొల్లా శంకర్, రణదీప్, గుణ శేఖర్ తదితరులు.

# మేకప్" వేసుకుని పడుకుంటే ఏం జరుగుతుందో తెలుసా? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!

: ఈ రోజుల్లో మేకప్ ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమైపోయింది. అయితే, ఈ విషయంలో కొందరు కొన్ని షార్ట్‌కట్స్ ఫాలో అవుతుంటారు. మరి, ఇవి మంచివో,కావో ఇప్పుడు తెలుసుకుందాం!మేకప్?పై మేకప్ వద్దు : ఆఫీస్ పూర్తవగానే నేరుగా ఫంక్షన్?కు వెళ్లాల్సి వచ్చినప్పుడు, చాలామంది ఉదయం వేసుకున్న మేకప్?పైనే తిరిగి టచప్ చేస్తుంటారు. కానీ, అలా చేయవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే, మేకప్ పైన వేసే మేకప్ సరిగా సెట్ అవ్వదని సూచిస్తున్నారు. పైగా ఎబ్బెట్టుగా కనిపిస్తుందట. చర్మం బాగా ఎండిపోయినట్లు, నిర్జీవంగా మారిపోవడమే కాకుండా మొటిమలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు.సన్?స్క్రీన్ తప్పనిసరి : చాలామంది మేకప్ వేసుకున్నాం కదా, ఇంక సన్?స్క్రీన్ అవసరం ఉండదులే అనుకుంటారు. కానీ, అది మంచిది కాదంటున్నారు నిపుణులు. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే, సూర్యుడి నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించగలిగేది సన్‌స్క్రీన్ ఒక్కటేనట. సన్‌స్క్రీన్ రాసుకున్న తర్వాత దాని మీద మామూలుగా మేకప్ వేసుకున్నా సెట్ అవుతుందట. వాతావరణం లేదా సీజన్ ఏదైనా, ప్రతిరోజూ సన్‌స్క్రీన్ అప్లై చేయడం తప్పనిసరి అని ఋఎ- శీఔశ్రీఅఅఙఎ పేర్కొంది.సౌందర్య సంరక్షణకు 'రోజ్‌వాటర్' – మీరు ఎలా ఉపయోగిస్తున్నారు బ్రష్?లు క్లీన్ చేస్తున్నారా? : మనం రోజూ ఉపయోగించే మేకప్ బ్రష్‌లను తరచూ శుభ్రం



చేయాలంటున్నారు నిపుణులు. ఎందుకం టే, క్లీన్ చేయని బ్రష్‌లపై బ్యాక్టీరియా చేరుతు ఒదట. వాటిని తిరిగి ఉపయోగిస్తే లేనిపోని చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నట్లే అని చెబుతు న్నారు. అందుకే, మేకప్?కి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం తప్పనిసరి.డ్రయర్‌తో తల ఆరబె డుతున్నారా? : ఉదయాన్నే లేచి, తలస్నానం చేసేసరికే ఆఫీస్‌కు టైం అవుతుంది. ఇక తల ఆరబెట్టు కునే టైం ఉండదు. అందుకే చాలామంది హెయిర్ డ్రయర్‌తో ఆరబెట్టేసి, స్ట్రెయిట్‌నర్‌తో స్ట్రెయిట్ చేసేసి, నచ్చిన హెయిర్ స్టైల్ వేసేసుకుంటారు. కానీ, దానివల్ల జుట్టు ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణు లు. హెయిర్ డ్రయర్స్, స్ట్రెయిట్?నర్స్, కర్లర్స్ ఇవన్నీ ఎక్కువ వేడిని విడుదల చేస్తాయట. దీంతో జుట్టులో ఉండే సహజ నూనెలు ఆవిరైపో తాయి. కాసేపటికే జుట్టు నిర్జీవంగా గరుకుగ తయారవుతుంది. కాబట్టి, హెడ్‌బాత్? చేసిన తర్వాత జుట్టుని సహజంగా ఆరనిస్తేనే అన్ని విధాలా మేలు. అలాగే, తడిగా ఉన్న జుఇలా చేస్తే మీ చర్మానికి మీరే హాని తలపెట్టి నట్లవుతుందని నిపుణులు చెబుతు న్నారు. ఈ క్రమంలో ముందు మీ ముఖానికి ఉన్న మేకప్?ను పూర్తిగా తొలగించుకోవాలట. లేదంటే, మేకప్ అవశేషాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మృతకణాలు, మొటిమల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందట.గడువు తేదీ గమనిస్తున్నారా? : మేకప్ సామగ్రి కొన్న తర్వాత అవి ఎన్ని రోజులు ఇంట్లో అలాగే ఉన్నా వాటిని వినియోగిస్తునే ఉంటాం. కానీ, వీటి గడువు తేదీని కూడా ఎప్పటికప్పుడు గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ గడువు తేది దాటిన ఉత్పత్తులను ఉపయోగిస్తే అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువగా ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఎక్స్‌పైరీ తేదీని బట్టి ఏడాదికోసారి మేకప్ ఉత్పత్తులు మార్చడం మంచిదట.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# చంద్రుని చేరుకునే తరుణం ఆసన్నమైంది- 'ఆర్టెమిస్ II కౌంట్‌డౌన్ స్టార్ట్

నాసా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్ ×× మిషన్ ప్రయోగానికి సమయం ఆసన్నమైంది. ఈ మిషన్?ను ఏప్రిల్ 1, 2026న సాయంత్రం 6:24 గంటలకు () లేదా ఏప్రిల్ 2, 2026న ఉదయం 3:54 గంటలకు () ప్రయోగించేందుకు సిద్ధమయింది. ఈ మిషన్ ద్వారా నాసా దాదాపు 53 సంవత్సరాల తర్వాత (1972 నాటి అపోలో 17 తర్వాత) చంద్రుడిపైకి మానవులను మరోసారి పంపించేందుకు ప్రయత్నిస్తోంది. వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలోనే ఈ మిషన్?ను ప్రయోగించేందుకు ప్లాన్ చేశారు. అయితే ఇంధన లీకేజీలు, ఇతర సాంకేతిక సమస్యల కారణంగా పలుమార్లు వాయిదా వేస్తూ వచ్చారు. ఎట్టకేలకూ ఇప్పుడు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రయోగానికి సంబంధించిన కౌంట్?డౌన్ ప్రారంభమయింది. మిషన్?లో భాగంగా ఏప్రిల్ 2, 2026న ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో ముగ్గురు పురుషులు, ఒక మహిళ బయలుదేరనున్నారు.క్రిస్టినా కోచ్ (మిషన్ స్పెషలిస్ట్)జెరెమీ హాన్సెన్, కెనడియన్ వ్యోమగామి (మిషన్ స్పెషలిస్ట్)నాసా ఈ నలుగురు వ్యోమగాములను భూమి నుంచి మునుపెన్నడూ లేనంత దూరం పంపించేందుకు ప్రయత్నిస్తోంది. దీనిలో భాగంగా ఓరియన్ స్పేస్?క్రాఫ్ట్ వ్యోమగాములను భూమి నుంచి 2,30,000 మైళ్లకు పైగా ఉన్న చంద్రుడి అత్యంత దూరపు బిందువు వద్దకు తీసుకువెళ్లి, తిరిగి "ఫ్రీ-రిటర్న్" పథంలో భూమికి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ చారిత్రాత్మక మిషన్?లో వ్యోమగాములు దాదాపు 10 రోజులు చంద్రుని చుట్టూ కక్ష్యలో ప్రయాణించనున్నారు.ఈ స్పేస్ మిషన్?ను రియల్ టైమ్‌లో ట్రాక్ చేసేందుకు వీలుగా నాసా ఇటీవలే "సాూాజౖ"ని కూడా పరిచయం చేసింది. దీంతో భూమిపై నుంచే "ఆర్టెమిస్ ××" మిషన్‌ను నిజ సమయంలో ట్రాక్ చేసే అవకాశం లభిస్తుంది. ఇంకా చీూాాా యాప్ "ఆగ్మెంటెడ్ రియాలిటీ" ట్రాకర్ ద్వారా ఈ అనుభవాన్ని మరింత విస్తరిస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.ఈ మిషన్ ఎందుకు?: అన్నీ



సవ్యంగా సాగితే ఈ మిషన్ చంద్రునిపై స్థిరమైన మానవ ఉనికిని స్థాపించాలనే నాసా ఆశయంలో కీలకమైన మైలురాయిగా నిలువనుంది. ఇది భవిష్యత్తు మూన్? మిషన్?లకు మార్గాన్ని సుగమం చేయడంతో పాటు అంగారక గ్రహానికి సిబ్బందితో కూడిన మిషన్‌కు పునాదిగా

# ప్రాణాయామంతో "ఒత్తిడి' తగ్గుతుందా? - నిపుణులు ఏమంటున్నారంటే!



ప్రస్తుతం చాలామంది జీవితాల్లో యోగా ఓ భాగమైపోయింది. దీనివల్ల శారీరకంగానే కాదు, మానసికంగానూ ఎన్నో ప్రయోజనాలను పొందచ్చు. అయితే, యోగా అంటే ఆసనాలు మాత్రమే అనుకుంటారు చాలామంది. దాంట్లో ప్రాణాయామం కూడా ఉంటుంది. యోగాసనాలు శరీరాన్ని ఫిట్?గా, ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడితే ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు తోడ్పడ ుతుంది. మానవ శరీరంలో ఉండే ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యాన అనే పంచ ప్రాణాలను అనుసంధానం చేసేందుకు ప్రాణాయామం ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పంచ ప్రాణాలు జీవక్రియ, జీర్ణక్రియ, రక్త సరఫరా, నరాల వ్యవస్థ, విసర్జనలు చక్కగా పని చేసేందుకు దోహదపడతాయని అంటున్నారు. ఈ క్రమంలో ప్రాణాయామం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!గుండె లయ : ప్రాణాయామం హృదయనాళ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది రక్తపోటు, హృదయ స్పందన రేటును నియంత్రించడం ద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. లోతైన శ్వాస అనేది పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థను ప్రేరేపించి శరీరాన్ని ప్రశాంత పరుస్తుందని పేర్కొంటున్నారు. ప్రాణాయామం క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వారికి కూడా సహాయపడుతుందని చీధ్యయనం పేర్కొంది.నిద్రలో భయం, హఠాత్తుగా మెలకువ! – 'నైట్ టెర్రర్' వేధిస్తోందా? ఊపిరితిత్తులను ఆక్సిజన్‌తో నింపడానికి : ప్రాణాయామం ప్రధానంగా శ్వాస తీసుకునే పద్ధతిని క్రమబద్ధీకరిస్తుంది. ఇది అతిగా శ్వాస తీసుకోవడాన్ని తగ్గించి, శరీరంలో కార్బన్ డయాక్సైడ్ స్థాయిలను సాధారణ స్థితికి తెస్తుంది. అంతేకాదు, శ్వాసనాళాల సంకోచాన్ని అరికట్టి ఆయాసం రాకుండా చేస్తుందంటు న్నారు నిపుణులు. ఇది శ్వాసకండరాల బలాన్ని పెంచి, ఊపిరితిత్తులలోని ఐదు విభాగాలకు ఆక్సిజన్ అందేలా చేస్తుందని చెబుతున్నాం ు.వేగస్ నరాల ఉత్తేజితం: వేగస్ నరం జీర్ణక్రియ, గుండె వేగం, శ్వాస నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. డయాఫ్రమాటిక్ శ్వాస (కడుపు భాగం కదిలేలా, నెమ్మదిగా, లోతుగా పీల్చే శ్వాస) ఈ నరాన్ని ఉత్తేజితం చేసి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది, శ్వాసకోశ వ్యవస్థను పెంచుతుంది, ఉబ్బసం వంటి రోగలక్షణ పరిస్థితులలో సహాయపడుతుందని ర్నల్ ప్రచురించింది.శరీర, మనస్సు ఒత్తిడి నివారణ: రక్తం, ఊపిరితిత్తుల్లో, ఇతర అవయవాల్లో ఆక్సిజన్ సరఫరా వేగంగా జరిగి వాటి పనితీరు మెరగుపడుతుందంటున్నారు నిపుణులు. శరీరంలో సానుకూల, ప్రతికూల ఒత్తిడిపై ఫలితాన్ని చూపిస్తుందని చెబుతున్నారు. శ్వాస వ్యాయామాలు నాడీ వ్యవస్థను శాంతపరిచి, మెదడుకు ఆక్సిజన్ ప్రవాహాన్ని పెంచుతాయట. ప్రాణాయామం ఆందోళన నుంచి ఉపశమనం కలిగించి ప్రశాంత స్థితికి చేరుస్తుంది.( పశాంతమైన నిద్ర : ఉదయాన్నే ప్రాణాయామం చేయడం వల్ల రోజంతా క్రమబద్ధమైన లయ ఏర్పడుతుంది. అనులోమ, విలోమ, భ్రమరి వంటి పద్ధతులు శరీరంలో మెలటోనిన్ నిమెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ దకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. భ్రమరి ప్రాణాయామం వల్ల ఏకాగ్రత, నిద్ర నాణ్యత, పారాసింపథెటిక్, శ్వాసకోశ పనితీరు మెరుగుపడుతుందనిప్రచురించింది.గ్లూకోజ్ నియంత్రణ : తక్కువ ఒత్తిడి వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇది కండరాలు, కాలేయంలో గ్లైకోజెన్ నిల్వను మెరుగుపరుస్తుంది. ప్రాణాయామం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందంటున్నారు నిపుణుల ు.రోగనిరోధక శక్తి : లోతైన శ్వాస ద్వారా అందే ఆక్సిజన్ వ్యాధికారక క్రిములతో పోరాడటానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్త ప్రసరణ మెరుగుపడటం వల్ల తెల్ల రక్త కణాలు శరీరమంతా వేగంగా సరఫరా చేయబడి, రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేస్తున్నారు.స్పష్టత, ఉత్పాదకత : మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడం వల్ల ఏకాగ్రత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, జ్ఞాపకశక్తి మెరుగుపడ ాయంటున్నారు నిపుణులు. ఇది రోజంతా మానసిక స్థిరత్వం, ఉత్సాహంగా ఉంచుతుంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# స్వేచ్ఛగా జీవించేందుకే ఎక్కువ ప్రాధాన్యం - "జెన్ జెడ్" కొత్త బాటలు ఇవే!



జెన్ జెడ్‌లు, ఈ పేరు వినగానే గుర్తుకువచ్చేది వారి వింతైన విధానాలే. నచ్చినవి చేస్తూ, స్వేచ్ఛగా జీవించేందుకే ఎక్కువ ప్రాధాన్య తనిస్తారు. అలాంటి కోవలోకి మరో విప్లవాన్ని తీసుకువచ్చారు. దాన్ని రీసెట్ జనరేషన్ ట్రెండ్?గా పిలుస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ంఆర్ = మైక్రో రిటైర్?మెంట్ : టేక్ బ్రేక్ బిఫోర్ యు బ్రేక్ అనే సూత్రంతో నేటి యువత మైక్రో రిటైర్‌మెంట్‌ను తెరమీదకు తెస్తోంది.కెరీర్?లో విరామం అనేది అలసిపోయిన వారికోసం మాత్రమే కాదనీ, లైఫ్?ని డిజైన్ చేసుకునే ప్రణాళికలోనే భాగమని జెన్?జీలు చెబుతున్నారు.ఐదేళ్ల పాటు పనిచేసి 6 నుంచి 12 నెలలు విశ్రాంతి తీసుకుని కొత్త ఉత్సాహం, నైపుణ్యాలతో మళ్లీ పనిలో చేరడమే దీని ఉద్దేశం.ప్రస్తుతం సంపన్న భారతీయులు మొత్తం జీవితంలో రెండు, మూడు విరామాలు తీసుకునే ట్రెండ్ నడుస్తోంది.తొలిసారి తీసుకున్న స్వల్ప విరామం తర్వాత 87 % జీవన నాణ్యత మెరుగుపడి దని నివేదికలు చెబుతున్నాయి.దీనివల్ల మానసిక, శారీరక ఉల్లాసం పెరగడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు.లెస్ = లివ్ ఈజీ, స్పెండ్ స్మార్ట్ : కంటికి నచ్చినవన్నీ కొనే 'హాల్ కల్చర్'?కు తెరదించుతూ 'లివ్ ఈజీ, స్పెండ్ స్మార్ట్' అనే కొత్త ట్రెండ్ తీసుకువస్తున్నారు.డి-ఇంఫ్లూయెన్సింంగా చెప్పుకొంటున్న ఈ పోకడను సామాజిక మాధ్యమాల్లో కూడా మద్దతు లభిస్తోంది. కుప్పలు, కుప్పలుగా వస్తువులను కొనకుండా 'ఇది నాకు నిజంగా అవసరమా?' అని ఆలోచించడమే డీ-ఇన్‌ఫ్లూయెన్సింగ్. ఇందులో భాగంగా ఏది తీసుకున్నా 'నాకు ఇది అవసరమా కాదా' అని ఆలోచించి ఖర్చు చేయడమే వీరి సక్సెస్ మంత్రగా చెప్పుకొంటుం ్నారు.ఇలాంటి బంధాలను వదులుకుంటేనే మంచిదట - నిపుణుల సూచనలు ఇవే!జెన్ = జీరో ఎక్సెస్ నాయిస్, ప్రశాంతతే పరమావధి : టార్గెట్?లు, మీటింగ్?లు, డెడ్? లైన్లు ఇలా ఎన్నో కారణాలతో నేటి ఉద్యోగుల్లో ప్రశాంతత కొరవడుతుండటంతో జీరో ఎక్సెస్ నాయిస్ (జెన్) ఫార్ములాను పాటిస్తున్నారు. మనశ్శాంతినే స్టేటస్ గుర్తుగా మార్చుకోవడం దీని ముఖ్య ఉద్దేశం.దీనికోసం వీలు చేసుకొని మరీ ప్రకృతి ఒడిలో సేద తీరుతూ ప్రశాంతమైన ఉదయాలను ఆస్వాదించడానికి మొగ్గు చూపుతున్నారు.భారత్?లో 'వెల్‌నెస్ టూరిజం' 12 % పెరగడమే ఇందుకు నిదర్శనం.టైడ్ = టైం డిపెండెంట్, డిజిటల్ ఈక్విటీ సమయంపై స్వేచ్ఛ : 9 నుంచి 5 గంటల పని వేళలకు విముఖత ప్రకటిస్తూ టైమ్ డిపెండెంట్, డిజిటల్ ఈక్విట= ఎర్న్ న్యాచురల్లీ, ఎక్జిట్ రెగ్యులర్లీ, గార్డ్ యువర్‌సెల్ఫ్ : ఈ నినాదంతో ఉత్సాహమే నిజమైన సంపద అంటున్నారు.కష్టపడి నెట్టుకొచ్చే విధానం నుంచి వ్యూహాత్మక విరామం వైపు వీరు అడుగులు పడుతున్నాయి.స్వల్పకాలిక హడావుడి కంటే స్థిరమైన విజయాన్ని సాధిం చడమే లక్ష్యంగా ఈ ట్రెండ్ కొనసాగు తోంది.నిద్ర, విశ్రాంతి వంటివి ప్రస్తుతం ఆకాంక్షిత లక్ష్యాలుగా మారుతున్నాయి. కార్పొరేట్ నిచ్చెన ఎక్కడం కంటే జీవన సమతుల్యత పైనే జెన్?జెడ్?లు ఎక్కువ దృష్టి పెడుతున్నారని కొన్ని సర్వేల్లో తేలింది.ఐపీ=ికి (టీఐడీఈ) స్వాగతం పలుకుతున్నారు.దీ నింవారి పరిభాషలో టైడ్ అని పిలుస్తున్నారు. సామగ్రిలో కాదు స్వేచ్ఛలో పెట్టుబడి పెట్టాలి అనేది వీరి నియమంగా మారుతుంది.దీని ద్వారా రియల్ ఎస్టేట్ వంటి స్థిరాస్తుల్లో కాకుండా క్షణాల్లో డబ్బుగా మలచగలిగే స్టాక్స్, సిప్?లో పెట్టుబడులు పెట్టడం ట్రెండ్?గా మారింది.ల కోసం కాకుండా ఇష్టంగా చేయాలనిపించే పని ప్రదేశాన్ని ఎంచుకోవడమే ఇందులోని ముఖ్య ఉద్దేశం.ప్రపంచవ్యాప్తంగా ఉన్న పని ప్రదేశాల్లో ఫ్రీలాన్సింగ్ సేవలు 46.6 శాతం పెరగడం ఈ పోకడను సమర్థిస్తోంది. ఎనర్జీ = ఎర్న్ న్యాచురల్లీ, ఎక్జిట్ రెగ్యులర్లీ, గార్డ్ యువర్‌సెల్ఫ్ : ఈ నినాదంతో ఉత్సాహమే నిజమైన సంపద అంటున్నారు.కష్టపడి నెట్టుకొచ్చే విధానం నుంచి వ్యూహాత్మక విరామం వైపు వీరు అడుగులు పడుతున్నాయి.స్వల్పకాలిక హడావుడి కంటే స్థిరమైన విజయాన్ని సాధిం చడమే లక్ష్యంగా ఈ ట్రెండ్ కొనసాగు తోంది.నిద్ర, విశ్రాంతి వంటివి ప్రస్తుతం ఆకాంక్షిత లక్ష్యాలుగా మారుతున్నాయి. కార్పొరేట్ నిచ్చెన ఎక్కడం కంటే జీవన సమతుల్యత పైనే జెన్?జెడ్?లు ఎక్కువ దృష్టి పెడుతున్నారని కొన్ని సర్వేల్లో తేలింది.ఐపీ= ఇంటెన్షనల్ పేరెంటింగ్ : తక్కువ మంది పిల్లలు, అదీ ఆలస్యంగా, అంటూ ఇంటెన్షనల్ పేరెంటింగ్ అనే ధోరణి జెన్? జెడ్?లో పెరుగుతోంది. ఆర్థికంగా, మానసికంగా సిద్ధపడిన తర్వాతే అదీ ముప్పై, నలభై ఏళ్లకైనా సరే అప్పుడే పిల్లల్నికంటున్నారు.ఎక్కువ మంది సంతానం కంటే ఒక్కరిని కని అన్ని సౌకర్యాలు అందిం చడం మంచిదని వీరు భావిస్తున్నారు.మన దేశంలో నలభై ఏళ్ల తర్వాతే తొలి బిడ్డకు జన్మనిచ్చే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడమే దీనికి నిదర్శనం.ఆర్థిక ప్రణాళిక ఉంటేనే :ఈ రీసెట్ పద్ధతి వినడానికి బాగున్నా, దీని వెనుక ఆర్థిక ప్రణాళిక పక్కాగా ఉండాల్సిందే.అందుకే యువత ఫైనాన్షియల్ ఇండిపెండెన్స్, రిటైర్ ఎర్లీ సూత్రాన్ని అమలు చేస్తోంది.తక్కువ వయసులోనే అవసరమైన పొదుపు చేస్తున్నారు. తద్వారా ఉద్యోగం వదిలేసినా, ఆర్థికంగా ఇబ్బంది పడకుండా జాగ్రత్త పడుతున్నారు.కంపెనీలు కూడా ఈ మార్పును గమనించి, తమ ఉద్యోగులకు తగిన విరామాలు ఇచ్చేలా పాలసీలను మారుస్తున్నా యి.40 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగం కంటే, చిన్నచిన్న విరామాలు మనిషిని మరింత సమర్థంగా మారుస్తాయని నేటి తరం నమ్ముతుంది.






## ఔటా.. నాటౌటా..? అభిషేక్ శర్మ క్యాచ్‌పై పెను వివాదం

సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. బ్లెస్సింగ్ ముజారబానీ వేసిన షార్ట్ పిచ్ బంతిని అభిషేక్ శర్మ భారీ షాట్ ఆడాడు. డీప్ స్క్వేర్ లెగ్ దిశగా వెళ్తున్న ఆ బంతిని వరుణ్ చక్రవర్తి ముందుకు డైవ్ చేస్తూ అద్భుతంగా అందుకున్నాడు. అయితే బంతి నేలకు తగిలినట్లు అనుమానం రావడంతో ఫీల్డ్ అంపైర్లు నిర్ణయాన్ని థర్డ్ అంపైర్‌కు నివేదించారు. రీప్లేలో బంతి నేలను తాకి పైకి లేచినట్లు కనిపిస్తు న్నప్పటికీ, అంపైర్ మాత్రం అది క్లీన్ క్యాచ్ అని భావించి అవుట్‌గా ప్రకటించాడు. బ్యాటర్‌కు దక్కని వెసులు బాటు.సాధారణంగా క్రికెట్ నిబంధనల ప్రకారం, ఏదైనా నిర్ణయం విషయంలో సందేహం ఉంటే దాని ప్రయోజనం బ్యాటర్‌కే దక్కాలి. కానీ ఇక్కడపరుగులు చేసి అర్ధశతకానికి చేరువైన అభిషేక్, తీవ్ర అసంతృప్తితో మైదానాన్ని వీడాల్సి వచ్చింది. వరుణ్ చక్రవర్తి అంతకుముందు ఓవర్‌లో 25 పరుగులు సమర్పించుకున్నప్పట కీ, ఈ క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. హైదరాబాద్‌కు మెరుపు ఆరంభం..టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చారు. ఈ ఇద్దరూ కలిసి కేవలం 34 బంతుల్లోనే 82 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సీజన్‌లోనే పవర్‌ప్లేలో అత్యధిక స్కోరు నమోదు చేసి సన్ రైజర్స్ రికార్డు సృష్టించింది. ట్రావిస్ హెడ్ 21 బంతుల్లో 46 పరుగులు చేసి అవుట్ కాగా, ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ ఇషాన్ కిషన్ కూడా వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ముజారబానీ ఒకే ఓవర్‌లో కిషన్, అభిషేక్ ఇద్దరినీ అవుట్ చేసి కోల్‌కతాను రేసులోకి తెచ్చాడు.అభిషేక్ శర్మ అవుట్ కాకపోయి ఉంటే సన్‌రైజర్స్ స్కోరు మరింత భారీగా ఉండేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సాంకేతికత అందుబాటులో ఉన్నా ఇలాంటి తప్పుడు నిర్ణయాలు రావడం ఆటపై ప్రభావం చూపుతాయని నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో మండిపడుతున్నారు. ఈ వివాదాస్పద నిర్ణయం మ్యాచ్ ఫలితంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# తండ్రి మాటతో రూటు మార్చిన కావ్యపాప బ్రహ్మాస్త్రం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్(ఐపీఎల్ 2026)లో భాగంగా గురువారం కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు మొదలైంది. ఈ మ్యాచ్ ద్వారా మధ్యప్రదేశ్‌కు చెందిన 23 ఏళ్ల శివాంగ్ కుమార్ ప్రతిష్టాత్మకమైన ఐపీఎల్ బరిలోకి దిగాడు. గత వేలంలో సన్‌రైజర్స్ యాజమాన్యం ఈ యువ ఆల్ రౌండర్‌ను అతని కనీస ధర రూ. 30 లక్షలకు సొంతం చేసుకుంది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన శివాంగ్, ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు.



అత్యల్ప మ్యాచ్‌ల్లోనే అద్భుత ప్రతిభ..శివాంగ్ కుమార్ కెరీర్ గణాంకాలను పరిశీలిస్తే, అతను ఇప్పటివరకు దేశవాళీ క్రికెట్‌లో కేవలం ఏడు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఇందులో నాలుగు టీ20లు, మూడు లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఉన్నాయి. తక్కువ అవకాశాలు వచ్చినప్పటికీ, తనేంటో నిరూపించుకోవడంలో శివాంగ్ సఫలమయ్యాడు. ఈ ఏడాది జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటక వంటి బలమైన జట్టుపై 45 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అలాగే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బీహార్‌పై 25 పరుగులకే 3 వికెట్లు తీసి తన బౌలింగ్ పదును చూపించాడు.బ్యాటింగ్‌లోనూ సత్తా..శివాంగ్ కేవలం బౌలర్ మాత్రమే కాదు, అవసరమైనప్పుడు బ్యాట్‌తోనూ రాణించగల సత్తా ఉన్న ఆటగాడు. 2025-26 విజయ్ హజారే ట్రోఫీలో జార్ఖండ్ జట్టుపై కేవలం 69 బంతుల్లోనే 67 పరుగులు చేసి తనలోని బ్యాటింగ్ నైపుణ్యాన్ని బయటపెట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి జట్టులో ఇలాంటి యువ ఆల్ రౌండర్ ఉండటం జట్టు సమతూకానికి ఎంతో కీలకం కానుంది. లోయర్ ఆర్డర్‌లో వేగంగా పరుగులు సాధించడంలో శివాంగ్ కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.తండ్రి సలహాతో మారిన కెరీర్..మధ్యప్రదేశ్‌లోని రేవా ప్రాంతానికి చెందిన శివాంగ్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. రైల్వే శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్న తన తండ్రి పర్యవేక్షణలోనే శివాంగ్ క్రికెట్ పాఠాలు నేర్చుకున్నాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, శివాంగ్ మొదట కుడిచేతి వాటం బౌలర్‌గా కెరీర్ ప్రారంభించాడు. అయితే, తన తండ్రి ఇచ్చిన సలహా మేరకు ఎడమచేతి వాటం రిస్ట్ స్పిన్నర్‌గా మారాడు. నేడు అదే శైలి అతనికి ఐపీఎల్ వంటి పెద్ద వేదికపై అవకాశం కల్పించింది. ఒక లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ లభించడం ఏ జట్టుకైనా అదనపు బలమే. మరి ఈ సీజన్‌లో శివాంగ్ తన స్పిన్ మాయాజాలంతో ఎన్ని వికెట్లు తీస్తాడో వేచి చూడాలి.

## అసలే డేంజరస్ టీం.. ఎంట్రీ ఇచ్చిన మరో తోపు ప్లేయర్.



ఐపీఎల్ 2026 సీజన్ ఎనిమిదో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ జట్టు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ కోసం కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఇప్పటికే ఢిల్లీ చేరుకుని జట్టు శిబిరంలో చేరినట్లు సమాచారం. గత మ్యాచ్‌లో కోల్‌కతాపై ముంబై గెలిచినప్పటికీ, బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా మినహా మిగిలిన బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఈ నేపథ్యంలో శాంట్నర్ రాక హార్దిక్ పాండ్యా సేనకు కొండంత అండగా మారనుంది.అల్లా మహమ్మద్ గజన్‌ఫర్ స్థానంలో మార్పు..?
కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ మిస్టరీ స్పిన్నర్ అల్లా మహమ్మద్ గజన్‌ఫర్ తీవ్రంగా నిరాశపరిచారు. తన నాలుగు ఓవర్ల కోటాలో ఒక్క వికెట్ కూడా తీయకుండా ఏకంగా 51 పరుగులు ఇచ్చాడు. దీంతో ఢిల్లీతో జరిగే మ్యాచ్‌లో గజన్‌ఫర్ స్థానంలో శాంట్నర్‌ను తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. శాంట్నర్ జట్టులోకి వస్తే స్పిన్ విభాగం పటిష్టమవ్వడమే కాకుండా, బ్యాటింగ్ లోనూ లోయర్ ఆర్డర్‌లో జట్టుకు లోతు పెరుగుతుంది.అద్భుతమైన ఫామ్‌లో కివీస్ కెప్టెన్..మిచెల్ శాంట్నర్ ప్రస్తుత ఫామ్ ముంబై జట్టుకు ప్రధాన బలం. టీ20 క్రికెట్‌లో పొదుపుగా బౌలింగ్ చేయడంలో ఆయన దిట్ట. 2020 నుంచి ఇప్పటివరకు ప్రతి ఏటా ఆయన ఎకానమీ రేటు ఎనిమిది కంటే తక్కువగా ఉండటం విశేషం. 138 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌ల్లో 142 వికెట్లు తీసిన అనుభవం ఆయనకు ఉంది. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో కూడా శాంట్నర్ కేవలం 6.57 ఎకానమీతో అద్భుతంగా బౌలింగ్ చేశారు.
ముంబై జట్టులో శాంట్నర్ ప్రస్థానం..
గతంలో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడిన శాంట్నర్, అక్కడ తక్కువ అవకాశాలు పొందే వారు. అయితే ఐపీఎల్ 2025 వేలంలో ముంబై ఇండియన్స్ ఆయనను 2 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. 2025 సీజన్‌లో ముంబై తరపున 13 మ్యాచ్‌లు ఆడిన ఆయన 10 వికెట్లు తీసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం 34 ఏళ్ల ఉన్న శాంట్నర్, తన అనుభవంతో ఢిల్లీ పిచ్‌పై ముంబైకి విజయాన్ని అందిస్తారని అభిమా నులు ఆశిస్తున్నారు. మరో విదేశీ ఆట గాడు జాక్స్ త్వరలోనే జట్టుతో చేరాల్సి ఉంది.

బంగారం ధరలు

manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890

MANEPALLY DIGITAL GOLD APP
Google play | App Store

GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 154040 | 10gms |
| 22 kt | ₹ | 141200 | 10gms |
| SILVER | ₹ | 270000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

## పాతదా? కొత్తదా? ఏ పన్ను విధానం ఉద్యోగులకు లాభం?




2026-27 కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభంతో జీతభత్యాలు పొందే లక్షలాది మంది మరోసారి ఒక కీలక నిర్ణయం ముందు నిలిచారు. పాత పన్ను విధానాన్ని ఎంచుకోవాలా? లేక కొత్త పన్ను విధానాన్ని తీసుకోవాలా? తక్కువ రేట్లు, సరళమైన నిర్మాణంతో కొత్త విధానం ఆకర్షణీయంగా కనిపిస్తుండగా, మినహాయింపుల ప్రయోజనాలతో పాత విధానం ఇంకా పోటీగా నిలుస్తోంది. కొత్త పన్ను విధానం గత కొన్నేళ్లుగా వేగంగా ప్రాచుర్యం పొందుతోంది. ముఖ్యంగా రూ.12 లక్షల వరకు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయంపై పన్ను మినహాయింపు ఉండడం, అదనంగా జీతభత్యాల వారికి రూ.75,000 ప్రామాణిక తగ్గింపు లభించడం దీనికి ప్రధాన కారణాలు. ఈ కలయికతో రతీసుకోవాలా? తక్కువ రేట్లు, సరళమైన నిర్మాణంతో కొత్త విధానం రూ.12.75 లక్షల వరకు జీతాలపై పన్ను భారం పూర్తిగా సున్నాకి చేరే అవకాశం ఉంది.
అలాగే భోజన వోచర్లు, కంపెనీ కారు ప్రయోజనాలు, రూ.15,000 వరకు బహుమతులు, ఎన్‌పీఎస్‌లో యజమాని వాటాలు వంటి ప్రయోజనాలు కూడా ఇందులో చేర్చారు. గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, కుటుంబ పెన్షన్‌లకు కూడా నిర్దిష్ట పరిమితుల వరకు మినహాయింపులు ఉన్నాయి. అయితే పాత పన్ను విధానం ఇంకా చాలామందికి ప్రయోజనకరంగా ఉంది. రూ.5 లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు, రూ.50,000 ప్రామాణిక తగ్గింపు అందుబాటులో ఉండగా, ముఖ్యంగా విభిన్న మినహాయింపులు దీనిని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. హెచ్‌ఆర్‌ఏ (ఎన్‌పీఎస్), గృహ రుణ వడ్డీపై రూ.2 లక్షల వరకు తగ్గింపు, సెక్షన్ 80జ కింద రూ.1.5 లక్షల పెట్టుబడులు, ఆరోగ్య బీమా ప్రీమియంలు, విద్యా రుణ వడ్డీ, విరాళాలపై మినహాయింపులు వంటి ప్రయోజనాలు పాత విధానంలో అందుబాటులో ఉన్నాయి. ఇటీవల పిల్లల విద్య, హాస్టల్ ఖర్చులపై కూడా మెరుగైన తగ్గింపులు జోడించారు.
పన్ను నిపుణులు సూచిస్తున్నదేమిటంటే, ఏ విధానాన్ని ఎంచుకునే ముందు రెండు విధానాల కింద మీ పన్ను బాధ్యతను లెక్కించి పోల్చుకోవడం అవసరం. ఎక్కువగా పెట్టుబడులు పెట్టని వారు లేదా మినహాయింపులను పూర్తిగా వినియోగించుకోలేని వారు కొత్త విధానాన్ని ఎంచుకుంటే ప్రయోజనం ఉంటుంది. అయితే అన్ని తగ్గింపులను సద్వినియోగం చేసుకునే వారు పాత విధానంలో ఎక్కువ ఆదా పొందే అవకాశం ఉంది. మొత్తంగా సరైన ఎంపిక వ్యక్తిగత ఆదాయం, ఖర్చులు, పెట్టుబడులపై ఆధారపడి ఉంటుంది. తొందరపాటు నిర్ణయం కాకుండా, లెక్కలు వేసుకుని తీసుకున్న నిర్ణయమే మీకు నిజమైన ఆదాను అందిస్తుంది.

## ఇంటర్నెట్ సేవల్లో కొత్త శకం.. ఆ రాష్ట్ర ప్రభుత్వంతో స్పేస్ ఎక్స్ ఒప్పందం!

ఇండియాలో డిజిటల్ అంతరాన్ని తగ్గించే దిశగా ఒక కీలక పరిణామంగా, స్పేస్ ఎక్స్ కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ విభాగం స్టార్‌లింక్, మేఘాలయ ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని కొండలు, లోయలు వంటి భౌగోళికంగా క్లిష్ట ప్రాంతాల్లో శాటిలైట్ ఆధారిత హైస్పీడ్ ఇంటర్నెట్ అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సంప్రదాయ టెలికాం నెట్‌వర్క్‌లు చేరుకోలేని ప్రాంతాల్లో ఫైబర్ ఏర్పాటు ఖరీదైనదిగా, సాంకేతికంగా క్లిష్టంగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ ప్రాముఖ్యత సంతరించుకుంది. మేఘాలయలో ఇప్పటివరకు ఇంటర్నెట్ కనెక్టివిటీ స్థిరంగా లేకపోవడం విద్య, ఆరోగ్య రంగాలపై ప్రతికూల ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో స్టార్‌లింక్ సేవలతో గ్రామీణ పాఠశాలలకు స్థిరమైన ఆన్‌లైన్ విద్యా సదుపాయం అందే అవకాశం ఉంది.అలాగే కొండప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాలు టెలిమెడిసిన్, డిజిటల్ రికార్డుల వినియోగాన్ని మెరుగుపరుచుకోగలవు. విపత్తు పరిస్థితుల్లో కూడా కమ్యూనికేషన్ నిలిచిపోకుండా ఉండటం వల్ల రక్షణ చర్యలు వేగవంతం కావచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ అభివృద్ధికి తోడ్పడే మరో అంశం, స్టార్‌లింక్‌కు ×చీ-ూూజవ నుంచి భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహించేందుకు లైసెన్స్ లభించడం. దీంతో రాబోయే ఐదేళ్ల పాటు సంస్థ తన ఉపగ్రహ సేవలను చట్టబద్ధంగా అందించగలదు.




ముంబైలో ఇప్పటికే సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా సేవల సామర్థ్యాన్ని కూడా నిరూపించింది.భారత మార్కెట్‌పై దృష్టి పెట్టిన స్టార్‌లింక్, బెంగళూరులో కార్యాలయం ఏర్పాటు చేసి నియామక ప్రక్రియను యి. వంటి అంశాలపై ఈ సంస్థల నిర్ణయాలు కీలకం కానున్నాయి. ధరల విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. గతంలో లీకైన వివరాలు తాత్కాలికమని కంపెనీ పేర్కొన్నప్పటికీ, తుది ధరలు నియంత్రణ సంస్థల అనుమతుల తర్వాతే వెల్లడవుతాయి. మొత్తంగా స్టార్‌లింక్ ప్రవేశం భారతదేశంలో కనెక్టివిటీ రంగంలో ఒక విప్లవాత్మక మార్పుకు నాంది పలుకుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

సోమవారం,
ఏప్రిల్ 27, 2026

తెహల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం





## ఆ సినిమా మిస్ చేసుకున్నందుకు చాలా బాధపడ్డా..!

నటుడు రాజశేఖర్ ఒకానొక సమయంలో హీరోగా రాణించారు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు రాజశేఖర్. ఇక ఇప్పుడు రూట్ మార్చి సహాయక పాత్రలు చేయడానికి రెడీ అవుతున్నారు. ఆ మధ్య నితిన్ సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఆ సినిమా పెద్దగా ఆడలేదు.. ఇక రీసెంట్ గా శర్వానంద్ నటించిన బైకర్ సినిమాలో హారో తండ్రి పాత్రలో మెప్పించారు ఈ సినిమా మంచివిజయాన్ని అందుకున్నారు. అయితే రాజశేఖర్ తన కెరీర్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలను మిస్ అయ్యాను అని తెలిపారు. నటుడు రాజశేఖర్ తన కెరీర్, వ్యక్తిగత జీవితంలోని కొన్ని ముఖ్యమైన అంశాలపై ఓ ఇంటర్వ్యూలో మనసు విప్పి మాట్లాడారు. తన బహిరంగ స్వభావం, రెమ్యూనరేషన్ విధానం, నత్తి సమస్య, అలాగే తన చిత్రాలకు సాయికుమార్ డబ్బింగ్ చెప్పిన వైనం వంటి విషయాలను పంచుకున్నారు. రాజశేఖర్ తనను తాను ఒక చిన్న పిల్లాడిలాగే భావిస్తానని, ఓపెన్ గా మాట్లాడటం వల్ల అప్పుడప్పుడు సమస్యలు ఎదురవుతాయని అన్నారు.గతంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్‌లో పలు విజయవంతమైన చిత్రాలను వదులుకున్నట్లు తెలిపారు. ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని పంచుకున్నారు.చిరంజీవి నటించిన ఠాగూర్, వెంకటేష్ నటించిన చంటి, అలాగే జెంటిల్మాన్ వంటి భారీ విజయాలు సాధించిన సినిమాలను తాను మిస్ చేసుకున్నానని ఆయన పేర్కొన్నారు. తాను వదులుకున్న సినిమాలలో ఏవి హిట్ అయ్యాయన్న ప్రశ్నకు సమాధానంగా, చాలా సినిమాలు ఉన్నాయని రాజశేఖర్ తెలిపారు. కొన్ని కారణాల వల్ల తాను ఆ సినిమాలను వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ముఖ్యంగా చంటి సినిమా గురించి వివరిస్తూ, మొదట తాను ఆ సినిమాను చూడాలనుకున్నానని, మరుసటి రోజు ఉదయం చెన్నై నుంచి హైదరాబాద్ రావాలని అనుకున్నానని తెలిపారు.అయితే, దర్శకుడు వాసు తనకు అంతగా సూట్ అవ్వకపోవచ్చని ఎవరో చెప్పడంతో పాటు, ఉదయాన్నే షూటింగ్ ఉండటంతో తాను ఆ సినిమా చూడకుండానే వచ్చేశానని వివరించారు. తర్వాత వెంకటేష్ నటించిన చంటి సినిమా చూసినప్పుడు చాలా పశ్చాత్తాపపడ్డానని రాజశేఖర్ అన్నారు. ఆ సినిమాను తాను చూసి ఉంటే, వదులుకునేవాడిని కాదని, దాన్ని కొనుగోలు చేయడానికి పోటీ పడేవాడినని ఆయన తెలిపారు. ఇక ఇప్పుడు సోలో హీరోగా సినిమాలు చేస్తూనే సహాయక పాత్రలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను అని ఇటీవలే తెలిపారు రాజశేఖర్.

## వామ్మో.. ఆ సినిమాకు సీక్వెలా.



సౌత్ ఇండస్ట్రీలో పలు చిత్రాలు ప్రేక్షకుల మదిలో ఎప్పటికీ నిలిచిపోతాయి. కొన్ని చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మొదట్లో డిజాస్టర్ సాధించినప్పటికీ.. ఆ తర్వాత నెమ్మదిగా కల్ట్ క్లాసిక్ హిట్ మూవీస్ గా నిలిచాయి. అలాగే ఆ చిత్రాలకు ఇప్పుడు సీక్వెల్స్ తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే తాజాగా ఓ హీరోయిన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.
సెల్వరాఘవన్ దర్శకత్వంలో కార్తి, రీమాసేన్, ఆండ్రియా ప్రధాన పాత్రల్లో వచ్చిన 'యుగానికి ఒక్కడు' (తమిళంలో ఆయిరత్తిల్ ఒరువన్) చిత్రం అప్పట్లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్ ఫాంటసీ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోయినా.. ఆ తర్వాత ఒక కల్ట్ క్లాసిక్ హోదాను సంపాదించుకుంది. సెల్వరాఘవన్ దర్శకత్వంలో కార్తి, రీమాసేన్, ఆండ్రియా ప్రధాన పాత్రల్లో వచ్చిన 'యుగానికి ఒక్కడు' (తమిళంలో ఆయిరత్తిల్ ఒరువన్) చిత్రం అప్పట్లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్ ఫాంటసీ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోయినా.. ఆ తర్వాత ఒక కల్ట్ క్లాసిక్ హోదాను సంపాదించుకుంది.ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దర్శకుడు సెల్వరాఘవన్, ధనుష్ హీరోగా 'యుగానికి ఒక్కడు-2'ను ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, ఈ సీక్వెల్ గురించి తాజాగా హీరోయిన్ ఆండ్రియా జెర్మియా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దర్శకుడు సెల్వరాఘవన్, ధనుష్ హీరోగా 'యుగానికి ఒక్కడు-2'ను ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, ఈ సీక్వెల్ గురించి తాజాగా హీరోయిన్ ఆండ్రియా జెర్మియా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.మొదటి భాగంలో కీలకమైన 'లావణ్య' పాత్రలో నటించిన ఆండ్రియా, రెండో భాగంలో కూడా కనిపిస్తుందని అందరూ భావించారు. కానీ ఆమె స్పందన మాత్రం భిన్నంగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దీనిపై స్పందిస్తూ.. ఆ సీక్వెల్‌లో తాను ఉండే అవకాశం లేదని ఆమె స్పష్టం చేశారు. మొదటి భాగంలో కీలకమైన 'లావణ్య' పాత్రలో నటించిన ఆండ్రియా, రెండో భాగంలో కూడా కనిపిస్తుందని అందరూ భావించారు. కానీ ఆమె స్పందన మాత్రం భిన్నంగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దీనిపై స్పందిస్తూ.. ఆ సీక్వెల్‌లో తాను ఉండే అవకాశం లేదని ఆమె స్పష్టం ఎడారుల్లో షూటింగ్ చేయడం చాలా శారీరక శ్రమతో కూడుకున్న పని. ఆ సినిమా కోసం నేను చాలా కష్టపడ్డాను. అయితే ఇప్పుడు మళ్ళీ అదే రిస్క్ తీసుకోవడానికి నేను సిద్ధంగా లేను. పైగా మొదటి భాగం వచ్చి చాలా కాలం అయ్యింది, ఇప్పుడు నా వయస్సు కూడా పెరిగింది. అందుకే సీక్వెల్‌లో నేను ఉండకపోవడమే మంచిదని భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. కేవలం పాత్ర నిడివి కోసమో లేదా గతంలో చేసిన గుర్తింపు కోసమో మళ్ళీ అవే కష్టాలు పడటం తనకు ఇష్టం లేదని ఆమె కుండబద్దలు కొట్టారు. ఆండ్రియా చేసిన ఈ వ్యాఖ్యలు విన్న అభిమానులు కొంత నిరాశకు గురవుతున్నారు. ఒకవేళ ఆండ్రియా లేకపోతే, మొదటి భాగంలోని ఆ ఇంటెన్సిటీ మళ్ళీ కనిపిస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాకుండా, ఈ సీక్వెల్ ధనుష్‌తో భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని, అది ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం పాత్ర నిడివి కోసమో లేదా గతంలో చేసిన గుర్తింపు కోసమో మళ్ళీ అవే కష్టాలు పడటం తనకు ఇష్టం లేదని ఆమె కుండబద్దలు కొట్టారు. ఆండ్రియా చేసిన ఈ వ్యాఖ్యలు విన్న అభిమానులు కొంత నిరాశకు గురవుతున్నారు. ఒకవేళ ఆండ్రియా లేకపోతే, మొదటి భాగంలోని ఆ ఇంటెన్సిటీ మళ్ళీ కనిపిస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



## జీవితంలో ఆయనను మర్చిపోలేను


నటుడు రవి తేజ ఒక రేపిడ్ ఫైర్ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తాను చేయాలని కోరుకున్న పాటల గురించి ప్రస్తావిస్తూ, అభిలాషలోని "యురేకా సకమిక", డాన్ చిత్రంలోని "కై కై పనస" పాటలను పేర్కొన్నారు. తన డిక్షనరీలో బోరింగ్ అనే పదానికి స్థానం లేదని, తనతో తాను సమయం గడపడానికే ఇష్టపడతానని రవి తేజ తెలిపారు. ఎవ చేయడం సహజమని, అయితే ఒకే తప్పును పదేపదే చేయకూడదని ఆయన సూచించారు.తన కెరీర్‌లో మర్చిపోలేని ఐదు చిత్రాలుగా "విక్రమార్కుడు", "ఇడియట్‌ను వైట్ల ప్రత్యేక హాస్యం, పూరి జగన్నాథ్ అద్భుతమైన క్యారెక్టరైజేషన్ ("ఇడియట్" వంటివి), వంశీ బాలాదిత్య (మేమిద్దరం ఇష్టపడ్డాం) సినిమా సంగీతపరంగా తనకెంతో నచ్చాయని పేర్కొన్నారు. "విక్రమార్కుడు" షూటింగ్‌లో మహిళలను కొట్టే సన్నివేశంలో ఎస్.ఎస్. రాజమౌళి కట్ చెప్పడం మర్చిపోయి, మొత్తం యూనిట్‌తో కలిసి తన నటనను చూసి పకపకా నవ్వడం తనకు లభించిన అత్యుత్తమ అవార్డు అని అన్నారు. తన కెరీర్‌లో మర్చిపోలేని ఐదు చిత్రాలుగా "విక్రమార్కుడు", "ఇడియట్", "కిక్", "ఆటోగ్రాఫ్"లను రవి తేజ ప్రస్తావించారు. దర్శకులు తన కెరీర్‌పై చూపిన ప్రభావాన్ని వివరిస్తూ, ఎస్.ఎస్. రాజమౌళి తనను తదుపరి స్థాయికి తీసుకెళ్లారని అన్నారు. శ్రీను వైట్ల ప్రత్యేక హాస్యం, పూరి జగన్నాథ్ అద్భుతమైన క్యారెక్టరైజేషన్ ("ఇడియట్" వంటివి), వంశీ బాలాదిత్య (మేమిద్దరం ఇష్టపడ్డాం) సినిమా సంగీతపరంగా తనకెంతో నచ్చాయని పేర్కొన్నారు. "విక్రమార్కుడు" షూటింగ్‌లో మహిళలను కొట్టే సన్నివేశంలో ఎస్.ఎస్. రాజమౌళి కట్ చెప్పడం మర్చిపోయి, మొత్తం యూనిట్‌తో కలిసి తన నటనను చూసి పకపకా నవ్వడం తనకు లభించిన అత్యుత్తమ అవార్డు అని అన్నారు.తన కెరీర్‌లో అత్యధిక టేక్‌లు తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని, జగపతి బాబుతో కలిసి ఒక సన్నివేశానికి 36 టేక్‌లు, ధమాకా సినిమాలో ఒక సాధారణ కార్ దిగే షాట్‌కు 20 టేక్‌లు తీసుకోవడం వల్ల తనకు యాక్టింగ్ రాదేమో అన్న సందేహం కలిగిందని పంచుకున్నారు. భవిష్యత్తులో సినిమా నిర్మాణం చేపడతానని, అయితే తెరపై కాకుండా దర్శకుడిగా ఉండటానికి మొగ్గు చూపుతానని ఆయన తెలిపారు. అలాగే తన జీవితంలో డైరెక్టర్ రాజమౌళితో ఉన్న అనుబంధం గురించి చెప్పుకొచ్చారు. తన కెరీర్‌లో



## జానీ సినిమా హిట్టై ఉంటే నేను చేసే పని అదే..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి తెలిసిందే. ముఖ్యంగా ఆయన సినిమాలకు ఉండే ఫాలోయింగ్ చెప్పక్కర్లేదు. బద్రి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న పవన్.. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. తొలి ప్రేమ, తమ్ముడు, ఖుషి వంటి చిత్రాలతో నటుడిగా తనదైన ముద్ర వేశారు. చిరంజీవి సోదరుడిగా వెండితెరకు పరిచయమైన పవన్.. తన నటనతో.. మేనరిజంతో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఎన్నో సవాళ్లు, విమర్శలను ఎదుర్కొని తన నటనతో కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉండగానే పవన్ దర్శకత్వం వహించిన సినిమా జానీ. అప్పట్లో ఈ సినిమా ఓ సంచలనం అనే చెప్పాలి. అప్పటివరకు తాను నటించిన సినిమాల్లో కేవలం యాక్షన్ సీక్వెన్స్ మార్షల్ ఆర్ట్స్ మాత్రమే చేసిని పవన్.. జానీ సినిమా కోసం లాస్ ఏంజిల్స్, జపాన్ వెళ్లి మరిన్ని మెళకువలు నేర్చుకున్నారు.అప్పటికే యూత్ లో విపరీతమైన ఫాలోయింగ్ ఉన్న పవన్ మేకోవర్ చూసి ఫ్యాన్స్ షాకయ్యారు. ముఖ్యంగా జానీ సినిమా సమయంలో పవన్ స్టైల్, కర్చీఫ్, బనియన్స్ తెగ ట్రెండ్ అయ్యాయి. అలాగే ఈ సినిమా విడుదలకు ముందే విడుదలైన పాటలు మూవీపై అంచనాలు క్రియేట్ చేశాయి. 250కి పైగా ప్రింట్స్ తో 2003 ఏప్రిల్ 25న విడుదలైంది ఈ మూవీ. ఎన్నో అంచనాలతో థియేటర్లలోకి అడుగుపెట్టిన అభిమానులు ఒక్కసారిగా షాకయ్యారు. ఎందుకంటే ఖుషి, బద్రి సినిమాల్లో చూసిన పవన్ లుక్స్ ఆ సినిమాలో కనిపించలేదు. పూర్తిగా బక్క చిక్కిన పవన్ ను ఫ్యాన్స్ తట్టుకోలేకపోయారు.గతంలో ఓ ఇంటర్వ్యూలో పవన్ మాట్లాడుతూ.. "నేను నటించి దర్శకత్వం వహించిన సినిమా ఫ్లాప్ అయ్యింది. సత్యం ఒప్పుకుని తీరాలి. తప్పించుకుని తిరగడానికి వీల్లేదు. క్రియేటివ్ ఫీల్డ్ లో ఫెయిల్యూర్ సహజం. దానికి భయపడకూడదు. ఆ సమయంలో నాకు అన్నయ్య చెప్పిన మాట గుర్తుంది. ఇంకా కష్టపడి ఉంటే బాగుండేది అన్నారు. కష్టపడ్డాను. కానీ అది సరైన దారిలో విధి విధానాలతో కష్టపడలేదేమో అని ఇప్పుడు అనిపిస్తుంది. జానీ సినిమా అవివేకంతో చేయలేదు. నాకు తెలిసి ఆరోజుకు దొరికిన మార్గాన్ని

## కమెడియన్ మహేష్ భార్యను చూశారు..



మహేష్ అచంట అంటే ఎవరికీ తెలియకపోవచ్చు కానీ.. రంగస్థలం మహేష్ అంటే చాలామంది గుర్తుపడతారు. తూర్పు గోదావరి జిల్లా రాజోలుకు చెందిన మహేష్.. సినిమాల్లో కమెడియన్‌గా, కీలక పాత్రల్లో నటిస్తూ.. మంచి యాక్టర్‌గా ముందుకు సాగుతున్నాడు. అయితే నటుడిగా ఎదిగే క్రమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాడు మహేష్. సినిమా ఆఫీసులు ఎంత దూరంలో ఉన్న నడుస్తూ వెళ్లేవాడు. తండ్రి చనిపోయినప్పుడు అతని వద్ద 10 రూపాయలు కూడా లేవు. జబర్దస్త్ షోలో వేషాల కోసం పడిగాపులు కాసేవాడు. షకలక శంకర్.. తొలుత అతడిని జబర్దస్త్ స్టేజ్ ఎక్కించాడు. అలా జబర్దస్త్‌లో కనపడుతూ సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు వేశాడు.2017లో దర్శకుడు సుకుమార్ రంగస్థలంలో అవకాశం ఇచ్చిన తర్వాత.. అతడి ఫేట్ మారిపోయింది. ఆ చిత్రంలో చిట్టిబాబు స్నేహితుడిగా నటించి.. విపరీతమైన గుర్తింపు పొందాడు. మహేష్ స్కిల్ అందరికీ తెలియడంతో వెనువెంటనే అవకాశాలు వచ్చాయి. శతమానం భవతి, మహానటి చిత్రాలతో నటుడిగా స్థిరపడిపోయాడు.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com